

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 12 | సెప్టెంబర్ | 2025 | పేజీలు : 22


తగ్గించిన జిఎస్టీ అమలులోకి రావడంతో

కొనుగోలు వాయిదా

వేస్తున్న కొనుగోలు దారులు

# ఇప్పుడు వద్దు.. 22 తరువాతనే కొందాం







సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, సెప్టెంబర్11, మేజర్ న్యూస్: ఇప్పుడు వద్దు... 22 తరువాతనే కొందామని తగ్గించిన జిఎస్టీ అములోకి వస్తుందని భావించి కొనుగోలు దారులు కొనుగోలు వాయిదా వేస్తున్నారు. జీఎస్టీ స్లాబులు తగ్గుతాయని కేంద్రం ప్రకటన దరిమిలా ఇప్పటికిప్పుడు కారు, బైక్ కొందామనుకుంటున్న కొనుగోలు దారులు వాయిదా వేస్తున్నారు. సెప్టెంబర్ 22 తరువాత తగ్గించిన జిఎస్టీ అమలులోకి రానుండటంతో కారు, బైకుల ధరలు 10 శాతం వరకు తగ్గనున్నాయి. ఫలితంగా మధ్యతరగతి వారికి భారీ ఊరట కానుంది. ప్రతి బైక్ పై 8వేల నుండి సుమారు 20 వేల వరకు తగ్గనున్నాయని కొనుగోలు దారులు భావిస్తున్నారు

మిగతా 2లో..

## మావోయిస్టులు అమర్చిన బాంబు బ్లాస్టింగ్ లో కాళ్లు కోల్పోయిన సిఆర్పిఎఫ్ కానిస్టేబుల్



2 లో



కాజీపేట రైల్వే స్టేషన్ సమీపంలో

## బస్ స్టాండ్ నిర్మాణం చేయాలి

- కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు
- భూపాలపల్లి జిల్లాకు రైల్వే స్టేషన్, కొత్త రైల్వే లైన్లు ఏర్పాటు
- రైల్వే బైపాస్ లైన్ లకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలి
- వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య
- రైల్వే ప్రాజెక్టులపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి పాల్గొన్న ఎంపీ కడియం కావ్య

2 లో

## తేజస్వి హైస్కూల్ లో విద్యార్థి మృతి

విద్యార్థి సంఘాల ఆందోళన




4 లో



## కొమ్మాల అంగడి రోడ్డు పై రచ్చ

తీర్మానం లేకుండా నిధులు మళ్ళింపు పై గ్రామస్తుల ఆగ్రహం

జీపీ నిధులతో అంగడికి రోడ్డు ఎలా వేస్తారు?

అంగడి రోడ్డు నిర్మాణాన్ని వ్యతిరేకించిన మెజారిటీ సభ్యులు

పోలీసుల బందోబస్తు నడుమ గ్రామసభ



2 లో




## ఇప్పుడు వద్దు....!

## 22 తరువాతనే కొందాం

మొదటి పేజీ తరువాయి..
అదేవిధంగా కార్ల పైనా60 వేల నుండి 1.50 లక్షల వరకు తగ్గను న్నాయి. దీంతో ప్రస్తుతం షోరూముల్లో బుకింగులు నిలిచిపోయినట్లు సమాచారం.

### కొనుగోలు వాయిదా...

సెప్టెంబర్ 3వ తేదిన కొత్త జీఎస్టీ స్లాబులను కేంద్రం ప్రకటించింది. దాంతో 4వ తేది నుంచి షో రూమ్ లు, సెకండ్ హాండ్ మార్కెట్ లలో కొనుగోలు భారీ స్థాయిలో నిలిచి పోయినట్లు వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. జీఎస్టీ కొత్త స్లాబులు అమలు కానుండటంతో షోరూమ్ ల్లోనే కాదు ఇటు సెకండ్ హ్యాండ్ మార్కెట్ పైనా ప్రభావం పడింది. ఉమ్మడి వరంగల్ జిల్లా లో వాహనాల కొనుగోళ్లు అధికంగానే జరుగుతాయి. మధ్య తరగతి వారు అధికంగా వినియోగించే 350 సిసి లోపు బైకుల పై జీఎస్టీ ని 28 నుంచి 18 శాతానికి తగ్గించారు. అంటే దాదాపు 10 శాతం వరకు చ తగ్గింపు ఉంది. ప్రస్తుతం ప్రతి 100 సిసి ఆ పై సామర్థ్యం ఉన్న బైకులు రూ. లక్ష కు పైనే పలుకుతుంది. ఎలక్ట్రిక్ బైకుల ధర రూ. 30 వేల నుండి మొదలవుతుంది. వీటికి సైతం 10 శాతం జిఎస్టీ తగ్గింపు వర్తిస్తుంది. ప్రతి నెల ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భారీ సంఖ్యలో వాహనాలు విక్రయిస్తున్నారు.

## మావోయిస్టులు అమర్చిన బాంబు బ్లాస్టింగ్ లో కాళ్లు కోల్పోయిన సిఆర్పిఎఫ్ కానిస్టేబుల్



తాడ్వాయి సెప్టెంబర్ 11మేజర్ న్యూస్ సూర్య : చతీష్ ఘడ్ రాష్ట్రం దంతెవాడ జిల్లా అడవుల్లో మావోయిస్టులు అమర్చిన బాంబు బ్లాస్టింగ్ లో సి ఆర్ పి ఎఫ్ కానిస్టేబుల్ మునీష్ రెండు కాళ్లు కోల్పోయాడు. దంతవాడ అడవులలో ఉదయం మావోయిస్టులకు పోలీసులకు జరిగిన ఎదురు కాల్పుల లో ములుగు జిల్లా తాడ్వాయి మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన అలెం లింగయ్య సమ్మక్క దంపతుల కుమారుడు ముఖేష్ కాళ్లు కోల్పోయాడు. ఈ వార్త తెలియడంతో కుటుంబ సభ్యులు చతీష్ ఘడ్ తరలి వెళ్లారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.



# కాజీపేట రైల్వే స్టేషన్ సమీపంలో బస్ స్టాండ్ నిర్మాణం చేయాలి



హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ సూర్య: హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న రైల్వే ప్రాజెక్టుల పురోగతిని.. పర్యవేక్షించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన కీలక సమీక్ష సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టుల పైన జరిగిన సమీక్ష సమావేశంలో భాగంగా వరంగల్ కు సంబంధించి రైల్వే సమస్యలపై ఎంపీ డా.కడియం కావ్య ప్రస్తావించారు. ప్రధానంగా కాజీపేట రైల్వే స్టేషన్ ముందు బస్టాండ్ నిర్మాణం చేపట్టాలన్నారు. రైల్వేకు సంబంధించిన స్థలం బస్టాండ్ నిర్మాణానికి కేటాయిస్తే దానికి బదులుగా మరో చోట రైల్వేకు స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని ఎంపీ తెలిపారు. అందుకు సీఎం రేవంత్ రెడ్డి కూడా సానుకూలంగా స్పందిస్తూ మరో ప్రాంతంలో స్థలం ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ప్రజలు, రైల్వే ప్రయాణికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని మల్టీ మోడల్ బస్టాండ్ నిర్మాణానికి సహకరించాలని ఎంపీ కోరారు. రైల్వే శాఖ మంత్రి దీనికి సంబంధించి ఆదేశాలను కూడా సంబంధిత జోనల్ అధికారులకు అందజేస్తామని వెల్లడించారు. అలాగే భూపాలపల్లికి కొత్త రైల్వే స్టేషన్, రైల్వే లైన్ను మంజూరు పై ఎంపీ ప్రస్తావించారు. భూపాలపల్లి సింగరేణి కాలరీస్, జెన్కో నుండి బొగ్గును రవాణా చేయడానికి ట్రక్కులపై ఆధారపడు తుందన్నారు. రైల్వే లైన్ మంజూరు అయితే రోడ్డు ప్రమాదాలు, కాలుష్యం, సరుకు రవాణా ఖర్చులను తగ్గుతుందని ప్రయాణికుల ప్రయాణంతో పాటు ఆర్థిక కార్యకలాపాలను పెంచుతుందని తెలిపారు. కాజీపేటను రైల్వే డివిజన్ చేస్తే రాష్ట్రంలోని రెండో అతిపెద్ద నగరం వరంగల్ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రాజెక్టులు ప్రయాణం, వాణిజ్య రంగాన్ని మరింత అభివృద్ధి చేస్తాయని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఉద్యోగ కల్పన, వ్యాపార వృద్ధి, వరంగల్ కీలకమైన కనెక్టివిటీ హబ్గా ఉంటుందని స్పష్టం చేశారు. కాజీపేట డివిజన్ ఏర్పాటుతో రైల్వేకు అత్యధిక రెవెన్యూ అందించబడుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు నూతన బైపాస్ లైన్ ల విషయాన్నీ కూడా ఎంపీ ప్రస్తావించారు. నష్కల్ నుండి వరంగల్ నగరానికి రెండు రైల్వే బైపాస్ లైన్లు, ఒకటి నష్కల్ నుండి చింతపల్లి వరకు, నష్కల్ నుండి హసన్ పర్తి వరకు రైల్వే డిపార్ట్మెంట్ ప్రతిపాదనలు చేయడం జరిగిందన్నారు. ఓఆర్ ఆర్ నిర్మాణం కారణంగా ఇప్పటికే రైతులు నష్టపోయారని అన్నారు. మరోసారి రైల్వే లైన్ల కారణంగా రైతులు మరిన్ని భూముల కోల్పోయి వ్యవసాయ రంగం చిన్న భిన్నం కానుందన్నారు. ట్రయాంగిల్ రైల్వే విధానంతో వరంగల్ నగర అభివృద్ధికి ఆటంకం కలుగుతుందన్నారు. అక్కడి రైతులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో అలైన్మెంట్ మార్చి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని వివరించారు. ఇప్పటికే పలుమార్లు ఈ సమస్యల పరిష్కారం కొరకు కేంద్ర మంత్రులను అధికారులను కలిసిన ఎంపీ డా.కడియం కావ్య మరోసారి రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని రైల్వే మంత్రిని కలిసి వినతిపత్రం అందజేస్తానని వెల్లడించారు. సమీక్ష సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ట్రాన్స్ పోర్ట్ అండ్ బిల్డింగ్స్ స్పెషల్ సెక్రటరీ వికాస్ రాజ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస రాజు, ఫైనాన్స్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవతో పాటు పలు విభాగాల ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.

## కొమ్మాల అంగడి రోడ్డు పై రచ్చ



గీసుగొండ సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్(సూర్య): మండలంలోని కొమ్మాల గ్రామపంచాయతీ వద్ద అంగడి రోడ్డు నిర్మాణంపై ఏర్పాటు చేసిన గ్రామసభ పోలీసు బందోబస్తు మధ్య నిర్వహించారు.గ్రామ సభలో ఘర్షణలు చోటు చేసుకుంటాయన్న ముందస్తు సమాచారంతో గీసుగొండ సీఐ ఏ.మహేందర్ ప్రత్యేక పోలీసు బలగాలను ఏర్పాటు చేశారు.వివరాల్లోకి వెళ్తే కొమ్మాల గ్రామపంచాయతీ పరిధిలోని అంగడి రోడ్డు నిర్మాణ పనులకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గత రెండు నెలల క్రితం జీపీ నిధులతో రూ.52 లక్షలతో శంకుస్థాపన చేసిన విషయం తెల్సిందే.ఇదే విషయమై గతంలో రెండు సార్లు గ్రామ సభ నిర్వహించగా రోడ్డు నిర్మాణానికి అంగీకారం తెలపలేదు.గ్రామస్థుల తీర్మానం లేకుండా గ్రామపంచాయతీ నిధులు ఎలా కేటాయిస్తారని కొండా వర్గీయులు,గ్రామ ప్రజలు,బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు.ఇదే షయంపై గురువారం పోలీసు బందోబస్తు నడుమ గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీడీవో పాక శ్రీనివాస్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహిం చారు. కొమ్మాల అంగడి రోడ్డు నిర్మాణంపై గ్రామస్తుల మెజారి టీ అభిప్రాయం మేరకు నివేదిక రూపొంది స్తున్నట్లు ఆయన పే ర్కొన్నారు. గ్రామ సభలో మెజా రిటీ సభ్యులు కొమ్మాల అంగడి రోడ్డు నిర్మాణానికి అంగీకారం తెలప లేదు. స్థానిక ఎమ్మెల్యే సొంత నిధులు కేటాయించి రోడ్డు వేయాలని,జిపి నిధులతో రోడ్డు వేయడం తాము అంగీకరించడం లేదని వారు స్పష్టం చేయడంతో అధికారులు గ్రామసభ నుండి వెళ్ళిపోయారు.కార్యక్రమంలో కార్యదర్శి శంకర్ రావు,పశు వైద్యాధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కొమ్మాల అంగడి రోడ్డు పై ఎలాంటి తీర్మానం పెట్టకుం డా, గ్రామ ప్రజలకు తెలియకుండా గ్రామ పంచాయతీ నిధుల నుండి రూ.20 లక్షలు ఎలా కేటాయిస్తారని కొమ్మాల దేవస్థాన ఆలయ మాజీ చైర్మన్,కొండా వర్గానికి చెందిన గడ్డమీది కుమారస్వామి ప్రశ్నించారు.సర్పంచ్ ఎన్నికలు పూర్తయిన తర్వాత గ్రామస్థుల సహకారంతో నూతన పాలక వర్గంతో అభివృద్ధి కార్యక్రమాలు చేప ట్టాలని అన్నారు.మండలంలో చిన్న ఎమ్మెల్యేగా పేరు ఉన్న ఓ నాయకుడు కనుసైగల్లో ఇలాంటి పనులు జరుగుతున్నాయని ఆరోపించారు.స్థానిక ఎమ్మెల్యే సొంత నిధులతో అంగడికి రోడ్డు వేయాలనీ,అంగడి రోడ్డు నిర్మాణానికి తాము వ్యతిరేకం కాదని ఆయన పేర్కొన్నారు.

# నానో యూరియా తో ప్రయోజనాలు

### అవగాహనతో వాడాలని వ్యవసాయ శాస్త్రవేత్తల సూచన

వెంకటాపురంనాగూరు సెప్టెంబర్ 11 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలంబస్తా యూరియా కోసం ఎదురుచూపులు అవసరం లేదు. సరకు వచ్చాక దాన్ని కొనేందుకు దుకాణాల వద్ద బారులుదీరి నిల్చోవాల్సిన పనీ లేదు. పొలం గట్లపై జారుతూ 45 కిలోల బస్తాను మోసుకు వెళ్లాల్సిన అగత్యం అంతకంటే లేదు. అరలీటరు నానో యూరియా చాలు.. ధర కూడా రూ.225 మాత్రమే. మీ యూరియా కష్టాలు తప్పిస్తుంది. పైరుకు పోషకాలు అందిస్తుంది. వరి, పత్తి సహా అధికశాతం పైర్లపై నానో యూరియా పిచికారికి ఇది అనువైన సమయం కూడా. ఇటీవలి కాలంలో నానో వినియోగం రాష్ట్రంలో గణనీయంగా పెరిగిందని గణాంకాలూ వెల్లడిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోని రైతులు సంప్రదాయ యూరియా వాడకంపైనే ఎక్కువగా మొగ్గుచూపుతున్నారు. ఎన్నో ఉపయోగాలున్నా నానో యూరియాను పట్టించుకోవడం లేదు. యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియాను వాడుకోవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. '45 కిలోల బస్తాలో ఉండే పోషకాలు అర లీటర్ నానో యూరియాలో ఉంటాయి. సంప్రదాయ యూరియాలో కణ పరిమాణం 2.8-4 మిల్లీ మైక్రాన్లు. దీంతో 30శాతానికి మించి మొక్కకు చేరదు. మిగిలింది నీటిలో, భూమిలో కలిసి కాలుష్యానికి కారణమవుతుంది. నానో యూరియా కణ పరిమాణం 32 నానో మీటర్లు. నూతమే 80శాతం పైగా మొక్కకు చేరుతుంది. వృథా, కాలుష్యం తగ్గుతుంది. సంప్రదాయ యూరియా నీటిలో కలిసి వేర్ల ద్వారా మొక్కకు అందాలంటే చాలా సమయం పడుతుంది. నానో యూరియాను ఆకు పైనే పిచికారి చేస్తారు. దీంతో నేరుగా పత్రహరితానికి చేరి వెంటనే పని చేస్తుంది.

### వినియోగం ఇలా: సంప్రదాయ యూరియా గుళికల

రూపంలో ఉంటే నానోయూరియా ద్రవ రూపంలో ఉంటుంది. ఎకరానికి అర లీటర్ నానో యూరియా సరిపోతుంది. దీన్ని లీటర్ కు నాలుగు ఎంఎల్ చొప్పున 120 లీటర్ల నీటిలో కలపాలి. ముందు సగం నీరు పోసి తర్వాత యూరియా పోసి మళ్లీ నీరు పోయాలి. అప్పు సక్రమంగా పిచికారి అవుతుంది. డ్రోన్ ద్వారా అయితే ఎకరానికి 350-400 ఎంఎల్ సరిపోతుంది. పిచికారి



చేసే సమయంలో అధిక మొత్తం ఆకులపై పడేలా చల్లుకోవాలి. మొక్కల మధ్య నేలపై పడితే ప్రయోజనం ఉండదు.

### ధర, శ్రమ తక్కువ: 45 కిలోల యూరియా బస్తా ధర

రూ.266.5. ప్రస్తుతం వ్యాపారులు రూ.100 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. దీనికితోడు రవాణా, నిల్వ చేయడం, పొలం దగ్గరకు చేర్చి చల్లడానికి బస్తాకు రూ.700 వరకు ఖర్చువుతుంది. అర లీటర్ నానో యూరియా రూ.225కే వస్తోంది. పైగా నానో యూరియా డబ్బాలు తక్కువ పరిమాణంలో ఉండటం వల్ల రవాణా ఖర్చు ఉండదు' అని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

### ఆ అపోహతోనే.

సంప్రదాయ యూరియా చల్లడంతో మొక్కలు పచ్చగా వస్తాయి. నానోతో మొక్కలు పచ్చగా రావు. అయినప్పటికీ అదే స్థాయి ప్రయోజనం ఉంటుంది. రైతులు ఈ అపోహతో నానో యూరియాకు దూరంగా ఉంటున్నారు. ఇతర పురుగు మందులు నానో యూరియాలో కలపకుండా ఉంటేనే మేలు.



## మల్హర్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

మల్హర్, సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ సూర్య : మల్హర్ రావు మండల నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఎన్నిక గురువారం ఉదయం మండల కేంద్రమైన తాడిచెర్ల లో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా బుర్ర సుధాకర్ గౌడ్ (వార్త ) ఉపాధ్యక్షులుగా రాగం కుమార్ (స్టార్ 9 న్యూస్ చానెల్) ప్రధాన కార్యదర్శిగా ముడితనపెల్లి ప్రభాకర్ (సూర్య దినపత్రిక) కోశాధికారిగా జల్లారపు ప్రసాద్ (ప్రజాపక్షం) గౌరవ అధ్యక్షులుగా వీరమనేని సంపత్ రావు (మహాన్యూస్ చానెల్) జాయింట్ సెక్రటరీ గా మాడుగుల నాగరాజు (ప్రజా జ్యోతి ) కార్యవర్గ సభ్యులుగా చొప్పరి రాజయ్య లింగన్నపేట శ్రీనాథ్, చిందం భాస్కర్, రావుల ఆంజనేయులు, గడ్డం ప్రదీప్ లు ఎన్నికయ్యారు.

## ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలి



వాజేడు సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలో ఆదివాసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో తహసిల్దార్ కి ఎస్టీ జాబితాల నుండి లంబాడిని తొలగించాలని మెమోరండం అందజేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదివాసి నవనిర్మాణ సేన మండల నాగరాజు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో అక్రమంగా లంబాడీలు చొరబడి ఆదివాసులచ ట్లాలకి తూట్లు ప్రభుత్వం ఎటువంటి ఆధారాలు లేకుండా లంబాడీలను తాత్కాలికంగా ఓటు బ్యాంకు రాజకీయం కోసం ఎస్టీలుగా చెప్పుకుంటూ లంబాడి లు ఏజెన్సీ ప్రాంతాల్లో కొనసాగుతున్నారని లంబాడీలు తొలగించేంతవరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలకు శ్రీకారం చుట్టబోతున్నామన్నారు ప్రతి పల్లెలో గ్రామ ప్రజల నిరుద్యోగ యువత ఆదివాసి ప్రజాప్రతినిధులు చైతన్యమై ముందుకు రావాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో తోరేం సంతోష్ ఎర్రం హరినాథ్ వాసం సంతోష్ కుమార్ మడే రవి సంద్ర సోమరాజు పీసా వాజేడు మండల అధ్యక్షులు ఇండ్ల సమయ్య తల్లడి నాన్న బాబు కృష్ణ పాల్గొన్నారు.

# ఏజెన్సీ రోడ్లు ధ్వంసం

వెంకటాపురంనాగూరు సెప్టెంబర్ 11 సూర్య మేజర్ న్యూస్ : అధికలోడుతో నడుస్తున్న ఇసుక లారీల కారణంగా ఏజెన్సీ రోడ్లు ధ్వంసం అవ్వడమే కాకుండా కలవర్టులు, బ్రిడ్జిలు ధ్వంసం అవుతున్నాయని సిపిఎ ఎం మండల కార్యదర్శి గ్యానం వాసు అన్నారు. గురువారం మండల పరిధిలోని రామచంద్రపురం సమీపంలోని గుడి గుట్టల సమీపంలో కుంగిపోయిన కల్వర్టును సిపిఐఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా మండల కార్యదర్శి వాసు మాట్లాడుతూ అధికలోడుతో ప్రయాణిస్తున్న ఇసుక లారీల వల్ల గతంలో ఎదిర సమీపంలోని చల్లవాగుపైవున్నబ్రిడ్జి కుంగిపోయి. భద్రాచలం -వెంకటాపురం రాకపోకలు స్తంభించాయి. ఇప్పుడు రామచద్రపురం సమీపంలో వున్న కల్వర్ట్ కూలిపోయే ప్రమాదం వుంది. ఇసుక లారీ ల



రవాణా కోసం అప్రూచ్ రోడ్డు ఏర్పాటు చెయాలి. లేకపోతే ఇసుక లారీల ను అడ్డుకుంటామని హెచ్చరించారు.

## నాటిన ప్రతి మొక్కను రక్షించాలి

### హరిత వనాలు పరిశీలించిన పిడి బాలకృష్ణ



గణపురం రూరల్ సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ సూర్య: నాటిన ప్రతి మొక్కను రక్షించాలని పిడి బాలకృష్ణ అన్నారు. గణపురం మండలంలోని గాంధీనగర్ గ్రామంలోని ఫారెస్ట్ లో నాటిన హరితవనాలను గురువారం డిఆర్డిఓ పిడి బాలకృష్ణ పరిశీలించారు. నాటిన మొక్కను సంరక్షించాలని. కోరారు. మైలారం గాంధీనగర్. చెల్పూర్. పరశురాంపల్లి. గ్రామాల్లో హరితవనాలలో మొక్కలు నాటామని ఆ మొక్కలను పశువులు తినకుండా రక్షణ కల్పించి వాటిని కాపాడాలన్నారు. అనంతరం మహిళా సంఘం ఆధ్వర్యంలో మంజూరైన పెట్రోల్ బంక్ కోసం స్థలాన్ని పరిశీలించారు. మహిళల అభివృద్ధి కోసం మండలానికి పెట్రోల్ బంక్ మంజూరు అయిందని. దాని స్థల పరిశీలన అనంతరం మహిళా సంఘానికి కేటాయించి పెట్రోల్ బంకును భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతులు మీదుగా నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఏపిఓ రాజు. టి ఏ. సంపత్. ఫీల్ అసిస్టెంట్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వ్యసనాలకు బానిస అయిన మేనల్లుడు చేతిలో మేనత్త హత్య

వెంకటాపురం,నాగూరు సెప్టెంబర్ 11, సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండలం వీఆర్కేపురం పంచాయతీ పరిధిలోని చొక్కాల గ్రామంలో గురువారం ఉదయం దారుణ హత్య జరిగింది. వ్యసనాలకు బానిసైన మేనల్లుడు కొండగొర్ల విజయ్ తన మేనత్త కొండగొర్ల ఎల్లక్క (55)ను పదునైన ఆయుధంతో దారుణంగా హతమార్చాడు. ఇంటి సమీపంలోని సీసీ రోడ్డుపై ఎల్లక్కను అడ్డగించి తల, మెడపై నరికి చంపినట్లు పోలీసులు తెలిపారు. దుర్వ్యసనాలకు బానిసైన విజయ్ డబ్బులు కోసం తరచూ మేనత్తతో పాటు కుటుంబ సభ్యులతో గొడవలు పెట్టుకునే వాడని గ్రామస్తులు చెబుతున్నారు. విజయ్ తండ్రి కొన్ని సంవత్సరాల క్రితం





మృతిచెందగా, ఆ మరణంపై కూడా అనుమానాలు వ్యక్తమైనట్లు సమాచారం. మాదక ద్రవ్యాలకు యసనానికి బానిసైన విజయ్ గ్రామంలో జులాయిగా తిరుగుతూ తరచూ గొడవలు పెట్టుకునేవాడని స్థానికులు ఆరోపించారు. ఈ క్రమంలో గురువారం ఉదయం మేనత్తపై దాడి చేసి దారుణానికి ఒడిగట్టాడు. సమాచారం అందుకున్న వెంటనే వెంకటాపురం పోలీస్ సీఐ ముత్యం రమేష్, ఎస్సై కొప్పుల. తిరుపతిరావు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితులను పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగినది.

## తేజస్వి హైస్కూల్ లో విద్యార్థి మృతి

### విద్యార్థి సంఘాల ఆందోళన



హనుమకొండ , సెప్టెంబర్ 11 , హన్మకొండ నయింనగర్ లోని తేజస్వి హైస్కూల్లో గురువారం ఉదయం 10వ తరగతి విద్యార్థి జయంత్ వర్ధన్ ఆకస్మాత్తుగా మరణించాడు. వివరాలలోకి వెళితే నయీం నగర్ తేజస్వి హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న జయంత్ (15) రోజు లాగే గురువారం కూడా స్కూల్ కి వెళ్లాడు. స్కూల్ పరిసర ప్రాంతంలో తోటి విద్యార్థులతో కలిసి గేమ్స్ ఆడుతున్న తరుణంలో విద్యార్థి జయంత్ ఆకస్మాత్తుగా కుప్పకూలి మరణించాడు. ఈ సంఘటనపై విద్యార్థి కుటుంబంలో విషాదఛాయలు కమ్ముకున్నాయి. ఈ ఆకస్మిక మరణంతో తోటి విద్యార్థుల, తల్లిదండ్రులు భయాందోళన గురవుతున్నారు. విద్యార్థి అకస్మాత్తుగా ఉదయం 11 గంటల సమయంలో మృతి చెందిన జిల్లా విద్యా శాఖ అధికారులు మాత్రం సాయంత్రం 4 గంటలకు తేజస్వి స్కూల్ కి రావడం పై విద్యార్థి తల్లిదండ్రులు, పలువురు ప్రజా సంఘ నాయకులు విద్యార్థి నాయకులు పలువిధాల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థి జయంత్ తల్లిదండ్రులను జరిగిన ఘటన పై వివరాలు అడుగగా స్కూల్ స్కూల్ యాజమాన్యం విద్యార్థికి ఫిట్స్ వచ్చి పడిపోయాడని నిర్లక్ష్య సమాధానం చెప్పారని ఆవేధంగా వ్యక్తం చేస్తున్నారు. స్కూల్ సీసీటీవీ ఫుటేజీలో మాత్రం విద్యార్థి స్కూల్ గ్రౌండ్ హాట్ స్ట్రోక్ వచ్చి పడిపోయినట్లు కనబడుతుండగా స్కూల్ యాజమాన్యం మాత్రం ఫిట్స్ వచ్చి పడిపోయాడని అబద్ధం చెబుతున్నారని, స్ట్రోక్ వచ్చి పడిపోయిన సమయంలో వెంటనే సి పిఆర్ చేస్తే తమ బాబు బతికేవాడని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా విద్యార్థులను స్కూల్ గ్రౌండ్ లో కఠినంగా రన్నింగ్ లాంటి వామ్ అప్ చేయడం వల్లనే జయంత్ చనిపోయాడని, తొలుత గుండె పోటు గా గుర్తించి సీపీఆర్ చేస్తే బతికేవాడని, విద్యార్థి మృతి లో పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యము ఉందని విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. విద్యార్థి కుటుంబానికి రూ. 50 లక్షలు చెల్లించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత..



టేకుమట్ల సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ సూర్య : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐ దాసరి సుధాకర్ తెలిపారు. మండలంలోని కుందనపల్లి గ్రామ శివారు చలివాగు నుంచి అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు కుందనపల్లి వాగు పరివాహ ప్రాంతాల్లో సోదాలు నిర్వహించగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుక అక్రమణం పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులు కార్చబడ్డారని, వారిని అదుపులోకి తీసుకొని విచారించగా ఆరేపల్లి గ్రామానికి చెందిన గజ్జి కుమార్, ఆకినపల్లి గ్రామానికి చెందిన బండి రఘుపతి లను అదుపులోకి తీసుకున్నామని, వీరు ఇరువురు ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుక అక్రమ రవాణా వావిలాలకు తరలిస్తున్నారని తెలిపారు. ట్రాక్టర్ యజమానులైన మహేందర్, సురేందర్ రెడ్డి లపై కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేయడం జరిగిందని ఎస్ఐ దాసరి సుధాకర్ తెలిపారు.

# భక్తులు సంతృప్తిగా దర్శించుకునేలా ఏర్పాట్లు

### అన్ని శాఖల అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్

### నివేదిక సమర్పించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్




తాడ్వాయి సెప్టెంబర్ 11మేజర్ న్యూస్ సూర్య : మేడారం జాతరకు సంబంధించిన పనులు భక్తులు సంతృప్తిగా అమ్మవార్లను దర్శించుకునేలా ఏర్పాట్లు చేయుటకు,అన్ని శాఖ ల అధికారులు జయింట్ ఇన్స్పెక్షన్ చేసి వారంలోగా నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు. గురువారం తాడ్వాయి మండలంలోని మేడారం ఐటిడిఎ గెస్ట్ హౌస్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి శబరిష్,ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా,డి ఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్,అదనపు కలెక్టర్లు సి. హెచ్. మహేందర్ జి, సంపత్ రావు లతో కలసి సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పిఆర్,ఆర్ అండ్ బి, ట్రైబల్ వెల్ఫేర్,ఆర్ డబ్లూ ఎస్,రెవిన్యూ, ఫారెస్ట్, పోలీస్,విద్యుత్, శాఖ ల అధికారులు జయింట్ ఇన్స్పెక్షన్ చేసి వారం లోగా నివేదిక సమర్పించాలని సూచించారు. ప్రతి శాఖకు సంబంధించి టెండర్ ప్రక్రియ పూర్తయేట్లు ,పనులు క్షేత్ర స్థాయిలో ప్రారంభించెట్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. గతంలో జరిగిన మహా మేడారం జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. మేడారం సంబంధ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలన్నారు.సంబంధిత అధికారులు మేడారం లో క్షేత్ర స్థాయిలో ఉండాలని,పనుల పురోగతి పై ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని అన్నారు. విధులు కేటాయించబడిన ఎఇ, డిఇలు మేడారంలోనే ఉండి, పనులు చేపట్టాలని,ఈఈలు ప్రతిరోజూ ఉదయం,సాయంత్రం క్షేత్ర సందర్శన చేసి, పనుల పురోగతిని పర్యవేక్షించాలన్నారు. మేడారం జాతరకు సుమారు కోటి యాభై లక్షల పైగా భక్తులు రానున్నట్లు అంచనా ఉన్నట్లు, వన దేవతల పండుగ,వనంలో పండుగ,చుట్టూతా వనం ప్రక్కనే వన్య ప్రాణులు కాబట్టి, వనాన్ని, వనంలోని ప్రాణులను కాపాడుకొనే దిశగా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, డిపిఓ దేవరాజ్,ఈ ఓ వీరస్వామి,జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, తహసిల్దార్ సురేష్ బాబు,ఎంపీడీవో సుమనా వాణి,తదితరులు పాల్గొన్నారు.



# నిర్మాణాల్లో జాప్యం చేసే కాంట్రాక్టర్లకు నోటీసులివ్వండి



### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్: ప్రాథమిక, ఉప ఆరోగ్య కేంద్రాల నిర్మాణంలో జాప్యం చేసే కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.గురువారం ఐడిఓసి కార్యాలయంలో ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వైద్య కళాశాల, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి నిర్మాణ పనులు, వైద్య సిబ్బంది సమయ పాలన, ఖాళీ పోస్టులు భర్తీ తదితర అంశాలపై పంచాయతి రాజ్, టిజిఎం ఐడిసి, పంచాయతి రాజ్ ఇంజినీరింగ్, ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు, వైద్య శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఆసుపత్రిలో గోడలపై గుట్కా, ఉమ్మి వేస్తున్నారని, దాని వల్ల అపరిశుభ్రంగా ఉంటుందని, వైద్య సేవలకు వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పరిశుభ్రత పాటించాలని తెలిపారు. నిర్మాణంలో వచ్చే వ్యర్థాలు ఎప్పటి కపుడు తొలగించాలని సూచించారు. ప్రధాన ఆసుపత్రిలో విద్యుత్తును టు ఫేస్ నుండి త్రి ఫేస్ కు మార్చాల్సి ఉందని ప్రతిపాదనలు ఇవ్వాలని తెలిపారు. ఆసుపత్రి భవనాలు నిర్మాణంలో జాప్యం జరిగే కాంట్రాక్టర్లు కు నోటీసులు జారీ చేయాలని, స్పందించకపోతే బ్లాక్ లిస్టులో పెట్టాలని తెలిపారు. మహాదేవపూర్ ఆసుపత్రిలో ప్రసూతి వైద్యులు నియామకానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. క్రిటికల్ కేర్ కేంద్రం నిర్మాణంలో జాప్యం జరుగుతుందని, ఇప్పటికే 2 నోటీసులు జారీ చేశామని పనులు ప్రారంభించకపోతే మళ్ళీ నోటీసు జారీ చేసి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గత సంవత్సరం పూర్తి కావాల్సి ఉందని ఇప్పటికే సంవత్సరం దాటి పోయిందని చర్యలు తీసుకోవాలని తెలిపారు. చాలా ప్రాధాన్యత పనులని జాప్యం చేయొద్దని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డా రాజేంద్రప్రసాద్, టిజిఎంఐడిసి ఈఈ కె ఎస్కె ప్రసాద్, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, అదనపు వైద్యాధికారి డా శ్రీదేవి, ఆసుపత్రుల సమన్వయ అధికారి డా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ

# పనులను పూర్తి చేయాలి



### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ, సెప్టెంబర్ 11 ,మేజర్ న్యూస్, సూర్య: ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులలో భాగంగా మిగిలిన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులను వివిధ శాఖల అధికారులతో కలిసి





జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తయిన అభివృద్ధి పనులు, ఇంకా పూర్తి కావాల్సిన అభివృద్ధి పనుల గురించి కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జంక్షన్ సుందరీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ లైట్ల ఏర్పాటు, తదితర అభివృద్ధి పనులు పూర్తిచేయాలన్నారు. కలెక్టర్ వెంట ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్, స్థానిక తహసిల్దార్ ఏవిఎన్వి ప్రసాదరావు, ఎంపీడీవో విజయ్ కుమార్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాలల పరిసరాలు పరిశుభ్రం గా ఉండాలి

### మెనూ ప్రకారం భోజనం

### విద్యార్థులు శ్రద్ధ గా చదవాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ సూర్య: పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.గురువారం జనగామ మండలం చౌడారం లోని మాడల్ స్కూల్, కేజీవీబీ ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా పాఠశాలల పరిసరాలను పరిశీలించి ఎప్పటికప్పుడు పిచ్చి మొక్కలను తొలగించాలని, శానిటేషన్ నిర్వహించా





లన్నారు. విద్యార్థులు కూడా వారి రూమ్ లను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థుల దగ్గరికి వెళ్లి ఆహారం ఎలా ఉంది, మెనూ ప్రకారం ఉంటుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తోందని విద్యార్థులు మంచిగా తింటేనే ఆరోగ్యం గా ఉంటారని పేర్కొన్నారు. అనంతరం 9,10 వ విద్యార్థులతో మాట్లాడుతు ఉదయం ఎన్ని గంటలకు నిద్ర లేస్తున్నారు, లేచాక మీరు ఎ ఎ పనులకి ఎంత సమయం కేటాయిస్తున్నారు అని ఒక్కో విద్యార్థి ని అడిగి తెలుసు కున్నారు. 10 వ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు రావాలి అంటే ఇప్పటి నుండే ఒక ప్రణాళిక పెట్టుకోవాలన్నారు. కష్టం గా ఉన్న సబ్జెక్ట్ ల పైన ఎక్కువ ఫోకస్ పెట్టడం, రివిజన్ చేయడం లాంటివి ఇప్పటి నుండే అలవాటు చేసుకోవాలని తెలిపారు. 10 వ తరగతి లో మంచి మార్కులను స్కోర్ చేసి పాఠశాలకు, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## ప్రతి రైతుకు అవసరానికి చాలినంత యూరియా ఖచ్చితంగా అందుతుంది

### ఆందోళన చెందవలిసిన అవసరం లేదు

### జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 11,మేజర్ న్యూస్ (సూర్య): జిల్లాలోనిశనిగపురం,నెల్లికుదురు,శ్రీరామగిరి, మరిపెడ, నర్సింహులపేట, అమనగల్ తదితర రైతు వేదిక,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ ల లో యూరియా పంపిణీ ప్రక్రియని జిల్లా ఎస్పీ పర్యవేక్షించి రైతులతో నేరుగా మాట్లాడి, వారు పండించిన పంటలు, వారికి అందిన యూరియా పరిమాణం, ఇంకా ఎంత అవసరమో అడిగి తెలుసుకున్నారు. రైతులు కూడా తమకు తగినంత యూరియా అందుతుంది అని హర్షం వ్యక్తం చేశారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరా సజావుగా జరిగేలా జిల్లా పోలీస్ యంత్రాంగం అవసరమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లా ప్రభుత్వ యంత్రాంగం అంతా మీ..కోసమే పనిచేస్తుందని, ఎలాంటి ఇబ్బంది రాకూడదనే క్లస్టర్ వైజ్ విధానాన్ని అమలులోకి తెచ్చామన్నారు. రైతులు ఎక్కడికి పడితే అక్కడికి పరుగులు పెట్టాల్సిన అవసరంలేదని, మీ పట్టా భూమి వున్న ,పరిధిలో ఉన్న రైతువేదికల వద్ద మీకు యూరియా ఇస్తారు అని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా చర్యలు చేపట్టాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. జిల్లాలోని ఎస్ఐలు సిఐలు పోలీస్ సిబ్బంది అంత యూరియా పంపిణీ కేంద్రాల్లో నిమగ్నమై ఉన్నారు.



# కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలోకి భారీ వలసలు

### స్థానిక సంస్థ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం

వెంకటాపురంనూగూరు సెప్టెంబర్ 11 సూర్యమేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోడవర్తి నరసింహమూర్తి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంప రాంబాబు ఆదేశాల మేరకు వీరభద్రవరం గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీలోకి కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డ్ మెంబర్స్ కార్యకర్తలకు కండువాలు కప్పి ఆహ్వానించిన బిఆర్ ఎస్ గ్రామ సీనియర్ నాయకులురాష్ట్రంలో రేవంత్రెడ్డి పాలనకు పతనం మొదలైంది, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని. రైతులకు యూరియఅందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలయ మైందన్నారు. తెలంగాణ తొలిసీఎం కేసీఆర్ పదేండ్ల పాలనలో దేశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని నిలబెట్టారని అన్నారు.ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేసే దమ్ము లేకనే కేసీఆ్ప రేవంత్రెడ్డి నిత్యం నోరు పారేసుకుంటున్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే ఎన్నికలు నిర్వహించడం లేదదన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలైన రైతులకు బీమా సౌకర్యం కూడా కల్పించడం లేదు.కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైంద న్నారు.కాంగ్రెస్ చేస్తున్న మోసాలను బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలకు వివరించడంతో.బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమనే విషయాన్ని ప్రజలు తెలుసుకొని బిఆర్ఎస్ తీర్థంపుచ్చుకుంటున్నారని తెలియజేశారు.వచ్చే ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి. పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని నిర్ణయించుకున్నారు.ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ పార్టీ వీరభద్రావరం గ్రామ సీనియర్ నాయకులు గుమ్మెల్ల పురుషోత్తం. మంచెర్ల నాగేశ్వరరావు. బట్ట నాగేందర్. పొనగంటి కృష్ణారావు. మంచెర్ల నాగరాజు. పోడెం సురేష్. సోలం సుధాకర్.బంద సాంబం. కొక్కురి రాజు. బట్ట పురుషోత్తం. మాటూరి వెంకటేష్. పొనగంటి ప్రసాద్. బట్ట శ్రీనివాస్ సోలం హోంపతి బిఆర్ఎస్ కార్యకర్తల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో కీ భారీగా చేరినవారికీ బిఆర్ఎస్ కండువా కప్పి ఆహ్వానించి



శుభాకాంక్షలు తెలియజేసారు.వారి వివరాలు కాంగ్రెస్ నాయకులు బట్ట నాగేష్. వారి కుటుంబం. బంద రాము. వారి కుటుంబం. యూత్ లీడర్ లంజపల్లి చంటి. వారి కుటుంబం. గుద్దేటి అరుణ్ కుమార్ వారి కుటుంబం. లంజపల్లి అశోక్ వారి కుటుంబం. గద్దల ధనుంజయ్ వారి కుటుంబం. గుద్దేటి చరణ్ వారి కుటుంబం. వారి కుటుంబం. కట్టం అభిషేక్ వారి కుటుంబం. ఇండ్ల శివ వారి కుటుంబం. సుమారుగా 30 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరభద్రవరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మంచర్ల పురుషోత్తం. బట్ట నారాయణ. బట్ట శేఖర్.బంద ప్రసాద్. దర్రాజు కృష్ణమూర్తి.మునిగేలా హరిస్వత్రం. బట్ట చిరంజీవి. బట్ట వెంకటేశ్వర్లు. పోనగంటి శ్రీహరి నారాయణ దాసు. మాచర్ల సమ్మయ్య. మాటూరు వెంకటేశ్వర్లు. మాంచెర్ల అబ్బరాజు. మాంచెర్ల సాంబం.గుమ్మేళ్ల సాంబశివరావు. పున్నం శ్రీనివాసరావు. పున్నం లక్ష్మణరావు. మంచర్ల రాములు.సోలం చంటి. మాటూరి లక్ష్మణరావు. తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







## బుగులోని జాతర అభివృద్ధి పనులు ప్రారంభం

రేగొండ, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ (సూర్య) : మండలంలోని తిరుమలగిరి గ్రామ శివారులో వెలసిన శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి వారి జాతరలో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. కొద్ది రోజుల క్రితం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రూ.2 కోట్లతో స్వామివారి కొండపైకి ఎక్కే భక్తుల కోసం మెట్ల వెడల్పు, కోనేరు, నీటి గుండం లను వెడల్పు చేసే వంటి అభివృద్ధి పనుల పై శంకుస్థాపనలు చేయగా గురువారం నుండి గుత్తేదారులు పనులు ప్రారంభించారు. ముందుగా మెట్ల వెడల్పు కార్యక్రమాన్ని పూర్తి చేసేట్టుగా చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తేదారు లక్కం రాములు, సూర బాపురావు, తిరుమలగిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మల విజేందర్, నాయకులు పల్నాటి శ్రీను, సిద్ధ సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 23 24 తేదీల్లో అవార్డు గ్రహీతలకు సత్కారాలు

### అవార్డు అందుకోబోతున్న జానపద కళాకారుడు గిద్దె రామ నరసయ్య



తొర్రూర్ సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య): వివిధ రంగాల్లో విశేషమైన కృ షి చేసిన 48 మంది ప్రముఖులను తెలుగు యూనివ ర్సిటీ 'కీర్తి పురస్కారాలు-2024'తో సత్కరిస్తోంది. విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య వెలుదండ నిత్యానం దరావు అధ్యక్షతన ఏర్పాటైన నిపుణుల సంఘం ఆయా రంగాలకు చెందిన ప్రముఖులను పురస్కార గ్రహీతలుగా ఎంపిక చేసింది. వీరిలో కేతరాజు వరలక్ష్మి, కేతరాజు కామేశ్వరరావు (ఆధ్యాత్మిక సాహిత్యం), ఎం .వి.లోకనాథం (ప్రాచీన సాహిత్యం), ఉదారి నారా యణ (సృజనాత్మక సాహిత్యం), వరిగొండ కాంతా రావు (కాల్పనిక సాహిత్యం), మరింగంటి లక్ష్మణాచా ర్యులు (అనువాద సాహిత్యం), రమేశ్ నారాయణ(ఆ సువాదం), డాక్టర్ అమరవాది నీరజ (బాలసాహిత్యం ), కె. వీణారెడ్డి (ఉత్తమ రచయిత్రి), డాక్టర్ కె. లావణ్యప్రముఖులకు తెలుగు వర్సిటీ పురస్కారాలు23, 24వ తేదీల్లో అవార్డు గ్రహీతలకు సత్కారాలు(ఉత్తమ రచయిత్రి), బైరెడ్డి కృష్ణారెడ్డి (వచన కవిత), కోటం చంద్రశేఖర్ (వచన కవిత), పాలపర్తి హవీల (పద్యరచన), కర్నాటి రఘురాములు గౌడ్( పద్య రచన), వేంపల్లి షరీఫ్ (కథ), చింతకింది శ్రీనివాస్ (న వల), తోలేటి అరుణ (హాస్య రచన), డాక్టర్ యం.దే వేంద్ర (వివిధ ప్రక్రియలు), జలదంకి సుధాకర్ (ఉత్తమ నాటక రచయిత), మేకా రామకృష్ణ (ఉత్తమ నటుడు), డాక్టర్ బి.హెచ్. పద్మప్రియ(ఉత్తమ నటి), డాక్టర్ వెంకట్ గోవాడ (నాటకరంగంలో కృషి), చాగం టి కృష్ణకుమారి (జనరంజక విజ్ఞానం), తుమ్మల దేర్రావు(పరిశోధన), అలేటి మోహన్ రెడ్డి (భాషారం దస్సు), డాక్టర్ ఎస్. రఘు (సాహిత్య విమర్శ), ఆవు సుల భాను ప్రకాష్(అవధానం), డాక్టర్ సత్యలక్ష్మి(మహిళాభ్యుదయం), పద్మ మధునాపంతుల (లలిత సంగీతం), బి.వి.దుర్గా భవాని(శాస్త్రీయ సంగీత విద్వాంసులు), గిద్దె రామనర్సయ్య(జానపద గాయకులు), ఆచార్య చిగిచెర్ల కృష్ణారెడ్డి (జానపద కళలు), కంపల్లె రవిచంద్రన్ (జీవిత చరిత్ర), గోవిందరాజు చచక్రధర్ (పత్రికా రచన), ఉమా మహేశ్వర పాత్రుడు (ఆంధ్ర నాట్యం), ఆర్.రత్నశ్రీ(కూచిపూడి నృత్యం), డి.శోభనాద్రి (వ్యక్తిత్వ వికాసం), బి.సాంబశివరావు వాద ప్రచారంలో కృషి), డాక్టర్ యాదగిరి లయ సమాచార విజ్ఞానం), సుభాషిణి (గ్రంథా ర్త), కమలాకర భారతీదేవి(సాంస్కృతిక నిర్వహణ), రమ్యశ్రీ (ఇంద్రజాలం), నెల్లుట్ల 2 మణ(కార్టూనిస్ట్), మణ(కార్టూనిస్ట్), డాక్టర్ పి. కల్పవల్లి (కోగ్రా పురిమళ్ల సునంద (ఉత్తమ ఉపాధ్యాయులు) కె.శ్రీనివాసాచారి(చిత్రలేఖనం), దేవనపల్లి మీ (వచన కవిత), కుంట సదయ్య (జానపద గడ్డం శ్యామల (గజల్)కు విశ్వవిద్యాలయంలో 23, 24వ తేదీల్లో జరిగే ప్రత్యేక ఉత్సవంలో రికి రూ.5,116 నగదుతో సత్కరిస్తామని ఆచార్య కోట్ల హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# జిల్లాలో యూరియా కొరత పై అసత్య ప్రచారాలను రైతులు నమ్మవద్దు

## జిల్లా సహకార శాఖ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయనిర్మల

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ (సూర్య): జిల్లాలో యూరియా కొరత పై అసత్య ప్రచారాలను రైతులు నమ్మవద్దని జిల్లా సహకార శాఖ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయనిర్మల అన్నారు.గురువారం జిల్లా కలెక్టరేట్ మొదటి అంతస్తు వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, లతో కలిసి జిల్లా సహకార శాఖ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు, జిల్లాలో యూరియా సరఫరా (పంపిణీ) సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఒక్క రైతుకు యూరియా అందించడం కోసం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, వ్యవసాయ, సహకార, అన్ని విభాగాలతో జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయిలో పకడ్బందీగా చర్యలు తీసుకొని ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతుందని (18) మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించి ప్రతి రెండు గంటలకు ఒకసారి పరిశీలిస్తూ నివేదికలు కోరుచూ నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ జిల్లా కలెక్టర్, ఎస్పీ స్వయంగా రైతులను కలుస్తూ అధికారులను అప్రమత్తం చేస్తూ ఉన్నారని, ప్రస్తుతం అందిస్తున్న యూరియా వచ్చే యూరియా వివరాలను క్లస్టర్ల వారిగా రైతులకు సమాచారం అందిస్తూ ఉన్నారని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. జిల్లాలో (44) యూరియా అమ్మకాల కేంద్రాలు , (20) రైతు వేదికల ద్వారా మొత్తం (64) కేంద్రాల ద్వారా యూరియా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మరో (10) కేంద్రాల నిర్వహణ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశామని, అందులో ఇప్పటికే రెండు కేంద్రాలకు లైసెన్సులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రతి 2500 ఎకరాలకు ఒక ఎరువుల అమ్మకాల కేంద్రాలను ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు ఉదయం ఆరు గంటలకే అమ్మకాలను కొనసాగించడం జరుగుతుందని ,గతంలో ఎరువుల సరఫరా పంపిణీ సంఘం యొక్క ముఖ్య కేంద్రాలలో మాత్రమే పంపిణీ చేయబడేదనీ, అందువల్ల రైతులు అనేక ఇబ్బందికరమైన పరిస్థితి ఉండేదనీ ఈ పరిస్థితిని గమనించిన జిల్లా కలెక్టర్ గారు, సేల్స్ పాయింట్ల వికేంద్రీకరణ వలన రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని, అదనంగా ఎరువుల పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేయమని ఆదేశించడం వలన (64) కేంద్రాల ద్వారా పంపిణీ చేయడం ద్వారా రైతుల సమయము వృధా కాకుండా ఉంటుందని అందుకు రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 27 వేల 347 మెట్రిక్ టన్నుల యూరియా సహకార సంఘాల ద్వారా సరఫరా చేయడం జరిగిందన్నారు.రైతులు భవిష్యత్తులో యూరియా దొరకదనే అసత్య ప్రచారాలను నమ్మి అవసరానికి మించి గృహాలలో యూరియాను నిలువల ద్వారా అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని, రైతుల అవసరానికి అనుగుణంగా యూరియా సరఫరా చేయడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని అన్నారు.జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఎం.విజయనిర్మల మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు మూడు లక్షల 70 వేల ఎకరాలలో పంట సాగు చేయడం జరిగిందని, మొత్తం నాలుగు లక్షల 20వేల ఎకరాల పంట ఈ ఖరీఫ్ కాలంలో సాగు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు 27. వేల 347 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేయడం జరిగిందని, జిల్లా కలెక్టర్ గారి నిత్య పర్యవేక్షణలో రైతులకు (44) సొసైటీలకు అనుసంధానంగా తాత్కాలికంగా విక్రయ కేంద్రాలుగా (20) రైతు వేదికలను ఏర్పాటు చేసి రైతులకు వారి వారి గ్రామాలలోనే యూరియాను అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. అందువలన రైతులు ఎక్కువ దూరం ప్రయాణం చేయకుండా సమయం వృధా చేయకుండా వారి వారి గ్రామాలకే యూరియా సరఫరా చేయడం వలన రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆమె అన్నారు.జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ప్రతినిత్యం జిల్లాలోని సీనియర్ అధికారులను, ప్రత్యేక అధికారులుగా నియమించి వారితో పాటు తహసిల్దార్లు ,ఎంపీడీవోలు, సహకార శాఖ, అన్ని విభాగాలను సమన్వయపరిచి రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని తెలిపారు. సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆధ్వర్యంలో రైతులకు రక్షణ కల్పించడం కోసం సంబంధిత కేంద్రాల కేంద్రాల వద్ద తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతు భరోసా పోర్టల్ లో ఉన్నటువంటి వివరాల ప్రకారం రైతులకు యూరియా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.రైతులు తమ యొక్క పాస్ బుక్ ఆధార్ కార్డు, జిరాక్స్ ప్రతులను తీసుకొని కేంద్రానికి రావాల్సిందిగా కోరారు.కావున జిల్లాలోని రైతులు ఎలాంటి ఆందోళనలకు గురికావద్దని నిరంతరం యూరియా పంపిణీ ప్రక్రియ కొనసాగుతుందని ఆమె తెలిపారు.కలెక్టర్ హైదరాబాదులోని ప్రధాన కార్యాలయం తో నిత్యం అందుబాటులో ఉంటూ జిల్లాకు అధిక యూరియా కోటా కోసం కృషి చేస్తూ అందుకు అనుగుణంగా పనిచేస్తున్నారని ఆమె అన్నారు.







## ఉద్యానవన పంటలతో రైతులకు లాభసాటి

### జిల్లా ఉద్యాన , పట్టు పరిశ్రమల శాఖ అధికారి జీనుగా మరియన్న



తొర్రూరు, డివిజన్సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య): ఉద్యానవన పంటలు రైతులకు లాభసాటిగా ఉంటాయని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న అన్నారు. గురువారం తొర్రూరు, నెల్లికుదురు మండలం లోని పలు గ్రామాలలో ఉద్యాన పంటలు పరిశీలించి రైతులకు పలు సూచనలు ను చేశారు. రైతులు ఎత్తు మడులు, మల్చింగ్, పందిరి సాగు, ట్రెల్లిస్ సాగు, సేంద్రియ పద్ధతులు పాటించాలని అన్నారు. బోర్లు బావులు కింద ఆయిల్ పామ్, కూరగాయలు, పండ్లు, పూలు, పసుపు,మునగ, మల్బరీ మొదలైన మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేసి ఎకరానికి లక్షన్నర వరకు ఆదాయం పొందాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో ఉద్యాన అధికారి మానస, హార్టికల్చర్ విస్తరణ అధికారి టి. విజయ్ పాల్ రెడ్డి, బిందు సేద్య జిల్లా కోఆర్డినేటింగ్ అధికారులు అశోక్, హరీష్, రైతులు రమేష్, భూషయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితునికి ఆర్థిక సాయం



రేగొండ, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ (సూర్య): ప్రమాదవశాత్తు టైర్ల కొట్టులో టైర్ రిపేర్ చేస్తుండగా గాయపడిన వ్యక్తికి తన స్నేహితులు ఆర్థిక సహాయాన్ని అందించారు. మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన క్యాతం విజేందర్ గత వారం రోజుల క్రితం ట్రాక్టర్ టైర్ రిపేర్ చేస్తున్న క్రమంలో అదుపుతప్పి ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తన కాలు, చేయి విరిగిపోగా, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విజేందర్ కు తన ఇంటర్మీడియట్ స్నేహితులు గురువారం నారాయణపురంలోని తన ఇంటికి చేరుకొని పరామర్శించారు. విజేందర్ ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని తనకు ధైర్యాన్ని నింపి మేమున్నామనే భరోసా కల్పించి రూ.9వేలు ఆర్థికసాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో విజేందర్ స్నేహితులు పెంబర్తి విజయ్, మద్దెల జీవన్, బర్ల అశోక్ పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ మెడలు వంచైనా రైతులకు యూరియా అందేలా చేస్తాం

## మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పరకాల, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచైనా రైతులకు యూరియా అందేలా చేస్తామని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం పరకాల పట్టణంలోని ఎఫ్ జె గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు సరిపడా యూరియా అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులపక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే పరిమితమైంది తప్ప ఆచరణలో పనులు చేయడం లేదన్నారు. రైతులకు కావాల్సిన ఎరువులు అందుబాటులో ఉంచకుండా వారిని కష్టాలపాలు చేస్తున్నదన్నారు. వ్యవసాయం చేయాల్సిన అన్నదాతలు రాత్రి, పగలు తేడా లేకుండా సొసైటీల వద్ద యూరియా కోసం పడిగాపులు కాస్తున్నా ఈ ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యేకు చీమ కుట్టినట్లైనా లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రైతులకు యూరియా అందుబాటులోకి వచ్చేదాక ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. యూరియా ఏదని అడిగిన అన్నదాతలపై అక్రమ కేసులు పెడుతున్నారు. సీఎం రేవంత్రెడ్డి రైతులను కించపరిచేలా మాట్లాడుతున్నారని, యూరియా కొరత లేదని సమస్యను పక్కదోవ పట్టించడం ముఖ్యమంత్రి అసమర్థతకు నిదర్శనమన్నారు. యూరియా కోసం గోస పడుతున్న రైతుల ఉసురు ఈ ప్రభుత్వానికి తప్పకుండా తాకుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టించేలా గోబెల్స్ ప్రచారం



చేస్తున్నదన్నారు. కాళేశ్వరం కూలిపోయిందని అబద్ధాలు చెబుతూనే అదే ప్రాజెక్ట్ నుంచి నీళ్లను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని అన్నారు. ఘోష్ కమిషన్తో కాంగ్రెస్ పార్టీ రిపోర్ట్ తయారు చేయించి, దాని ఆధారంగా కేసీఆర్పై సీబీఐ విచారణ చేయించడం దుర్మార్గపు చర్య అని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరై,శంకుస్థాపన చేసిన పనులకే మళ్ళీ శంకుస్థాపన చేసే పనిలో ఉన్నారు తప్ప కొత్తగా చేసిందేమి లేదన్నారు. అర్ధరాత్రి రైతులు సొసైటీలకాడ ఇంత గోస పడుతుంటే ఎమ్మెల్యే ఎక్కడ పోయారని ప్రశ్నించారు. యూరియా అడిగిన వారిపై కేసులు పెట్టడం కాదు వారివద్దకు వచ్చి ఎమ్మెల్యే రేవూరి యూరియా ఇప్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు , యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి, మత్తు పదార్థాలను అరికట్టేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలి



## జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్

హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాలను అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. పోలీస్, పాఠశాల విద్య, ఇంటర్మీడియట్, జిల్లా సంక్షేమ, వైద్య ఆరోగ్య, నార్కోటిక్స్ శాఖల ఆధ్వర్యంలో గంజాయి, ఇతర మత్తుపదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన సదస్సులు, నమోదైన కేసులు, తీసుకుంటున్న చర్యలపై సంబంధిత శాఖల అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్ మాట్లాడుతూ గంజాయి,ఇతర మత్తు పదార్థాల బారీన ఎవరు కూడా పడకుండా పోలీస్, ఇతర శాఖల అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత వాటి బారిన పడకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో గంజాయి ఇతర మత్తు పదార్థాల వినియోగంతో కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రైవేటు కళాశాలలు, విద్యాసంస్థల్లోనూ అవగాహన కార్యక్రమాలను రానున్న రోజుల్లో విరివిగా నిర్వహించాలని సూచించారు. పాఠశాలల్లో ప్రహరీ క్లబ్ సమా



వేశాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని, కేసులు కూడా నమోదు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశం అనంతరం హనుమకొండ జిల్లా పాఠశాల విద్యాశాఖ రూపొందించిన గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు సంబంధించిన నినాదాలు పట్టికను ఆవిష్కరించారు. సమావేశంలో హనుమకొండ, కాజీపేట, పరకాల ఏసీపీలు నరసింహారావు, ప్రశాంత్ రెడ్డి, సతీష్ బాబు, టిజిఏఎన్బి డి.ఎస్.పి రమేష్ కుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, డాక్టర్ అనితా రెడ్డి, డాక్టర్ ప్రహసిత్, డాక్టర్ ఆచార్య వి. రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.



# భూభారతి దరఖాస్తులను వేగవంతం గా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్: భూభారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలో భూ భారతి, సాదా బైనామ, జాతీయ కుటుంబ లబ్ది పథకం, సి.ఎం.ప్రజావాణి దరఖాస్తుల పై అదనపు కలెక్టర్ బెన్షా లోమ్, ఆర్డీఓ లు గోపిరామ్, వెంకన్న ల తో కలిసి తహసీల్దార్ లతో కలెక్టర్ సమీక్షించారు. భూ భారతి దరఖాస్తు లను వేగవంతం గా పరిష్కరించడంలో తహసీల్దార్ ల సందేహాలను నివృత్తి పరుస్తూ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలన్నారు.సర్వేయర్లు, గ్రామపంచాయతీ అధికారుల సేవలను వినియోగించుకొని సత్వరమే పరిష్కరించాలన్నారు.శిక్షణ పొందిన సర్వేయర్ల ను క్షేత్ర స్థాయి పర్యవేక్షణ కు తీసుకెళ్లాలని, కార్యాలయాలలో దరఖాస్తులపరిశీలన లకు ఉపయోగించాలన్నారు. సి.ఎం. ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, జాతీయ కుటుంబ లబ్ధిదారుల పథకం అమలుకు లబ్దిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించాలన్నారు.యూరియా పంపిణీ సక్రమంగా జరిగే విధంగా విస్తృతంగా తనిఖీలు చేయాలని, రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని తెలిపారు.రికార్డ్ లు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. యూరియా స్టాకు, గోడౌన్ లో నిల్వ, విక్రయించిన వివరాలు, కొనుగోలు చేసిన రైతుల వివరాలు రిజిస్టర్ లో నమోదు చేశారా లేదా అన్నది సమగ్రంగా పరిశీలించాలన్నారు. సమీక్ష సమావేశంలో జనగామ, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవోలు గోపిరామ్, డి.ఎస్.వెంకన్న, కలక్టరేట్ ఏ.ఓ.శ్రీకాంత్, తహసీల్దార్ లు, రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాంలను తనిఖీ చేసిన కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ, సెప్టెంబర్ 11 ,మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని ఈవీఎం గోదాంలను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం తనిఖీ చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మూడు నెలలకోసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ హనుమకొండ జిల్లాకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపర్చిన ఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ తనిఖీ చేశారు. ఈవీఎం లకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఈవీఎం గోదాంల ఉన్న భద్రత చర్యలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకుని పరిశీలించారు. అదేవిధంగా హైకోర్టు ఉత్తర్వులననుసరించి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని వరంగల్ పశ్చిమ, పరకాల అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పార్లమెంట్ ఎన్నికలలో వినియోగించిన ఈవీఎంలను భద్రపర్చిన





గోదాం ను కూడా పరిశీలించి, నియమిత గోదాంనకు తరలించారు. కార్యక్రమంలో హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె .నారాయణ, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, హనుమకొండ, పరకాల తహసీల్దార్లు రవీందర్ రెడ్డి, విజయ లక్ష్మీ, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈవీ శ్రీనివాస రావు, శ్యామ్ సుందర్, రజనీకాంత్, సయ్యద్ ఫైజుల్లా, తదితరులు పాల్గొన్నారు.



# అటవీ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



### అటవీ అమరవీరుల దినోత్సవ సందర్భంగా కార్యక్రమం

### అమరులకు ఘనంగా అటవీ శాఖ అధికారుల నివాళులు

### ప్రకృతి పై ప్రజలకు చైతన్యం కల్పించడమే లక్ష్యం

### జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్

ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 11 (మేజర్ న్యూస్): ప్రకృతి అడవుల పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నామని అటవీశాఖ అమరవీరుల దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ





శిబిరంలో ములుగు, ఏటూరునాగారం డివిజన్లకు సంబంధించిన 66 మంది అటవీ శాఖ అధికారులు, సిబ్బంది రక్తదానాన్ని చేశారు. ఈ సందర్భంగా డిఎఫ్ ఓ మాట్లాడుతూ అడవుల పట్ల ప్రజలకు చైతన్యం కలిగించేందుకు తాము కృషి చేస్తున్నామని ప్రకృతిని రక్షిస్తే అది తిరిగి మనల్ని కాపాడుతుందని ఆయన అన్నారు. కాగా సెప్టెంబర్ 11 అటవీ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని గురువారం జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయంలో ఘనంగా అమరవీరులకు నివాళులు అర్పించారు. అమరులైన అటవీ శాఖ అధికారుల త్యాగాలు వెలకట్టలేనివని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. చెట్లు, అడవులు, వన్యప్రాణులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# రైతులకు యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



రాయపర్తి,సెప్టెంబర్ 11(మేజర్ న్యూస్ సూర్య):రైతులకు సకాలంలో యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని మాజి ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజి జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ లు ఆరోపించారు.గురువారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నమ్మి ఓట్లేసిన రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచిందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను విస్మరించారన్నారు.బిఆర్ఎస్ హయంలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడు రాలేదని అన్నారు.గత రెండు నెలలుగా రైతులు యూరియా కోసం చెప్పులు అరిగేలా ఎరువుల దుకాణాలు,సొసైటిల చుట్టూ తిరుగుతున్నార ని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులు గోస పడతారని ఆనాడే బిఆర్ఎస్ అధినేత మాజీ సిఎం కేసీఆర్ చెప్పారని గుర్తు చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సకాలంలో యూరియా అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని పక్షంలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బారి ఎత్తున రాస్తా రోకో ధర్నా చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ జాజు నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గారే నర్సయ్య,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చిట్యాల వెంకన్న,రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రాము,చిన్నాల ఉప్పలయ్య,చిన్నాల రాజబాబు, బొడ్డు రంగయ్య, ఐత కుమార్,చందు సతీష్,పోగులకొండ వేణు, సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, మైస వెంకటేశం, పెద్దగోని జీవన్, చందు లక్ష్మన్, గౌని అఖిల్, ఉబ్బని మధు, ఐత జంపి, ఎండీ యకూబ్, రమాకాంత్,తదితరులు పాల్గొన్నారు.



## వెంకటాపురంలో బెంబేలెత్తిస్తున్న గ్రామసింహాలు

### గుంపులు గుంపులుగా రోడ్లపై తిరుగుతున్న శునకాలు

### భయందోళనలో పట్టణ ప్రజలు



వెంకటాపురంనూగూరు సెప్టెంబర్ 11 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో కుక్కల బెడద ఎక్కువైంది. పట్టణంలో జనావాసాల మధ్య గుంపులు గుంపులుగా తిరుగుతున్నాయి. స్థానిక వ్యాపారుల దుకాణాల ముందు కుక్కలు స్త్వర విహారం చేస్తున్నాయి. గ్రామాల నుండి ప్రజలు తమ అవసరాల నిమిత్తం వెంకటాపురంవచ్చే వారు కుక్కల బెడదతో ఇబ్బంది పడుతున్నారు. రాత్రి వేళల్లో రోడ్లపై సంచరిస్తూ వాహనదారులను వెంబడిస్తున్నాయి. రోజు ఎక్కడ పడితే అక్కడ జనావాసాల మధ్య తిరుగుతూ. మొరుగుతూ. తిరుగుతున్నాయి. కుక్కలతో స్థానిక వ్యాపారులు, ప్రజలు భయందోళన చెందుతున్నారు. మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## అటవీ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

### ఎఫ్ఆర్ఓ వెంకటేశ్వర్ రావు



కాటారం, సెప్టెంబర్ 11, మేజర్ సూర్య న్యూస్: అటవీ అమరవీరుల త్యాగాలు మరువలేనివని పెగడపల్లి ఎఫ్ ఆర్ ఓ వెంకటేశ్వర్ రావు అన్నారు. అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని కార్యాలయంలో అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అటవీ శాఖ అధికారులు సిబ్బంది గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి చింతకానిక్ క్రాస్ వద్దకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అటవీ శాఖ అమరవీరుల ఆత్మకు శాంతి కలగాలని శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భం గా పలువురు మాట్లాడుతూ అడవులను సంరక్షించుట మనందరి బాధ్యతని ఈ క్రమంలో ఉద్యోగులు వారు ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి అడవులను రక్షించే క్రమంలో ముందు వరుసలో నిలబడి త్యాగమూర్తులయ్యారని గుర్తు చేశారు. మానవాళి మనుగడ సాఫీగా కొనసాగాలంటే అడవులు సమృద్ధిగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ సుదర్శన్, శ్రీనివాస్, ఎఫ్ఎస్ఓ లు అర్చన, చంద్రశేఖర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# తిప్పాపురం సీతారాంపురం లో వైద్య శిబిరం



వెంకటాపురంనూగూరు సెప్టెంబర్ 11 సూర్య మేజర్ న్యూస్ : మలుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏదిరాజిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోరం క్రాంతి కుమార్ ఆదేశాల మేరకుగురువారం రోజున సబ్ సెంటర్ తిప్పాపురం గ్రామంసీతారాంపురంలో మాతా శిశువు సంరక్షణ వైద్య అధికారి డాక్టర్ భాస్కర్ ఆధ్వర్యంలో గ్రామంలోఇంటింటి మలేరియా సర్వే జ్వరంతో ఉన్న వారి రక్తపూత సేకరణ ఆర్డిటి నిర్ధారణ పరీక్షలు చేయటం జరిగింది డ్రై డే ప్రోగ్రాం నిలవ ఉన్న నీరుని పారబోయటం గోళాలు. డ్రమ్ములపై మూతలు పెట్టుకోవాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలనివ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని జ్వరం వచ్చిన





వెంటనే వైద్యశాలకు రావాలని స్కూల్ వద్ద వైద్య శిబిరం నిర్వర్తించి గ్రామస్తులు వైద్య పరీక్షలు చేసి కాచి చల్లారి నీ రూ తాగాలని వైద్యాధికారి గ్రామస్తులకి అవగాహన కల్పించడం జరిగింది శిబిరంలో పరీక్షించుకున్న వారు 32గర్భవతులు రెండురక్తపుత సేకరణ మూడు ఆర్డిటి నిర్ధారణ పరీక్షలు మూడు మధుమేగం 5. రక్త పోటు ఒకటివారికి నెలవారి మందులు అందజే యడం జరిగిందిఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎం సి హెచ్ డాక్టర్భాస్కర్ హెచ్ ఇ ఓ కోటిరెడ్డి. హెల్త్ అసిస్టెంట్మోహను ఏఎన్ఎం వెంకటరమణ ఆశా కార్యకర్తలు నాగమణి. సమ్మక్క పాల్గొనడం జరిగింది.

# తెగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి

### పంట పొలాలను సందర్శించిన శాస్త్రవేత్తల బృందం

చిట్యాల, ప్టెంబర్ 12, మేజర్ న్యూస్: పత్తి, మిర్చి, వరి పంటలకు వచ్చే తెగుళ్ల నివారణకు రైతులు తక్షణమే సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం వరంగల్ శాస్త్ర వేత్తలు సూచించారు. గురువారం మండలంలోని కైలాపూర్, ఏలేటిరామయ్య పల్లి గ్రామాలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, వరంగల్ శాస్త్రవేత్తల బృందం పత్తి, వరి మిర్చి పంటలను సందర్శించారు. ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత్త, కోఆర్డినేటర్ డాక్టర్ ఏ విజయ భాస్కర్ మాట్లాడుతూ పత్తి పంటలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వడలు, తెగుళ్ల నివారణకు కాపర్ ఆక్సిక్లోరైడ్ 3గ్రా. లీ. నీటిలో కలిపి మొక్క మొదలు తడిచేలా పి చికారి చేయాలన్నారు. కాయ కుళ్ళు నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ 30 గ్రా., 1 గ్రాము స్ట్రెప్టో సైక్లిన్ పది లీటరు నీటిలో కలిపి



పిచికారి చేయలనీ సూ చించారు. పత్తిలో గులాబీ రంగు పురుగు నివారణకు ఎకరానికి ఆరు నుండి ఎనిమిది లింగాకర్షణ బుట్టలను ఏర్పాట చేయాలన్నారు. రసం పీల్చేచే పురుగుల నివారణకై వేప నూనె ఎకరాకు లీటర్ మందు, లేదా అసిఫేట్ ఎకరాకు 300 గ్రాములు లేదా ఫ్లనికామైడ్ 0.25 మీ.లీ. 200 లీటర్ల నీటి లో కలిపి పిచికారి చేయాలన్నారు. వరి పంటలో కాండం తొలచు పురుగు ఆశించడం. కాండం తొలిచిపురుగు నివారణకు క్లోరాంట్రని లిప్రోలు 0.3 మి. లీ. చొప్పున లీటరు నీటికి కలుపు కొని పిచికారి చేసుకోవాలి. పొలాల్లో నాటుకున్న మిర్చి పంటలో వేరు కుళ్ళు తెగులు ఆశించిన మొక్కల మొదళ్ల లో 1 గ్రాము కార్బెండజిమ్ లీటరు నీటికి కలిపి మొక్క మొదలు తడిచేలా పిచికారి చేసుకోవాలని కోరారు. ఈ బృందంలో శాస్త్రవేత్తలు డా. వెంకట రాజకుమార్, డా. ఆర్ విశ్వతేజ, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి, రైతులు కనుకుల రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గ్రూప్-1 పరీక్షను తిరిగి నిర్వహించాలని, జాబ్ కేలండర్ ను ప్రకటించి ఉద్యోగ నోటిఫికేషన్లను ఇవ్వాలని డిమాండ్



జెడిమల్లంపల్లి, సెప్టెంబర్11 ( మేజర్ న్యూస్ సూర్య)ఈ ములుగు జిల్లా ఆఖిల యూత్ అధికార ప్రతినిధి రేణుకుంట్ల సురేష్ మాట్లాడుతూ హైకోర్టు తీర్పు మేరకు గ్రూప్-1 పరీక్ష రద్దు చేసి మళ్లీ పరీక్ష నిర్వహిం చాలని డిమాండ్ చేశారు. టీజీపీఎస్సీ వైఫల్యం కారణం గా గ్రూప్-1 అభ్యర్థులు తీవ్ర అన్యాయానికి గురయ్యారని పరీక్ష నిర్వహణలో అనేక అక్ర మాలు చోటుచేసుకున్నందున హైకోర్టు సిట్టింగ్ జడ్జి ఆధ్వర్యంలో విచారణ జరపాలని తెలుగు మీడియం విద్యార్థులకు పేపర్ వాల్యుయేషన్లో తీవ్ర అన్యాయం జరిగిందని అందువల్ల ప్రస్తుత నోటిఫికేషన్ను రద్దు చేయాలని కోరారు. అలాగే తప్పు చేసిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టంగా డిమాండ్ చేశారు.

## రాజకీయ దురుద్దేశంతోనే అవినీతి ఆరోపణలు

### తాడ్వాయి పిఎసిఎస్ అధ్యక్షులు పులి సంపత్ గౌడ్



ములుగు, సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 11 (మేజర్ న్యూస్): ప్రత్యర్థి రాజకీయ ప్రయోజనాల కోసమే త మపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని పిఎసిఎస్ తా డ్వాయి అధ్యక్షులు పులి సం పత్ గౌడ్ తెలిపారు. అవినీ తికి అడ్డాగా మారిన తాడ్వా యి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పేరుతో సూర్యా పత్రికలో ప్రచురి తమైన కథనంపై ఆయన స్పందించారు. గతంలో తమపై కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయగా విచారణలో తాము ఎలాంటి అవినీతికి పాల్పడలేదని రుజువైందని కేవలం రాజకీయ లబ్ధి కోసం, దురుద్దేశంతోనే తమపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఈ సందర్భంగా సంపత్ గౌడ్ తెలిపారు.

## రైతులకు సరిపడా యూరి యాను అందించాలి



చిట్యాల, సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్: మండలంలోని పలు గ్రామాలలో రైతులు ఎదుర్కొంటున్న యూరియా కొరతను నివారించి రైతులకు సరిపడు యూరియాను అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చింతల రజనీకాంత్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో యూరియా కోసం బారులు తీరిన రైతులను రోడ్లెక్కిన దుస్థితి తీరును చూసి రైతన్నలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రజనీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వాలు వానాకాలపు పంటకు ముందే వివిధ రకాల ఎరువులు అవసరాన్ని బట్టి తెప్పించుకొని నిలువ చేసుకోలేదని ప్రశ్నించారు. షాపుల ముందు గంటల తరబడి రైతులు యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడి అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా అందించవలసిన యూరియా ప్రైవేటు డీలర్లకు ఎట్లా అందిస్తున్నారని ప్రభుత్వాన్ని, అధికారులను ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం బ్లాక్ మార్కెట్ ను అరికట్టాలని అధిక డబ్బులు తీసుకుంటున్న డీలర్లపై చర్యలు తీసుకోని, వారి లైసెన్సులు రద్దు చేయాలన్నారు. ఇప్పటికైనా రైతులకు సరిపడు యూరియాను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు బోరగని రాజు, పోతుగంటి సాంబయ్య, రాజయ్య, రవీందర్, మొగిలి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

### డాక్టర్ల వేతనాల్లో కోతలు విధిస్తాం
### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
### మహదేవపూర్ సామాజిక ఆసుపత్రి ఆకస్మికతనిఖీ





మహదేవపూర్ సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ సూర్య: విధుల్లో అలసత్వం వహిస్తున్న కాంట్రాక్ట్ డాక్టర్ల వేతనాల్లో కోత విధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం మహదేవ్ పూర్ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రికి వచ్చే రోగుల హాజరు పట్టికను తనికి చేసి వైద్యులతో మాట్లాడారు. ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రాన్ని, జనరల్ వార్డును, బ్లెడ్ స్టోరేజ్ యూనిట్ ను తనిఖీ చేసి రోగులకు అందుతున్న సేవల గ వివరాలు అడిగి తెలుసుకున్నారు.కొంత మంది కాంట్రాక్ట్ వైద్యులు విధులకు హాజరు కాకుండా జీత భత్యాలు పొందుతున్నట్లు గుర్తించిన జిల్లా కలెక్టర్ అలాంటి వారి జీతాలలో కోతలు విధించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ నుఆదేశించారు. బ్లెడ్ స్టోరేజ్ యూనిట్ కు భవన నిర్మాణం పూర్తి అయ్యిందని సిబ్బందిని నియమిస్తామని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెస్తామని తెలిపారు.అనంతరం బి.సి బాలుర వసతి గృహాన్ని సందర్శించిన కలెక్టర్ వసతి గృహానికి కావలసిన ప్రహరీ గోడ నిర్మాణం, కిటికీలు, తలుపులు, మరమ్మత్తులు, మరుగుదొడ్ల మరమ్మత్తులు చేపట్టాలని నిధులు మంజూరు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మండల ప్రత్యేక అధికారి కిరణ్ కుమార్, ఎంపీడీవో రవీంద్రనాథ్, ఆసుపత్రి సూపరింటెండెంట్ విద్యావతి, ఆర్.ఎం.ఓ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# రైతులకు సరిపడా యూరియాను అందించాలి




చిట్యాల, సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్: మండలంలోని పలు గ్రామాలలో రైతులు ఎదుర్కొంటున్న యూరియా కొరతను నివారించి రైతులకు సరిపడు యూరియాను అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చింతల రజనీకాంత్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో యూరియా కోసం బారులు తీరిన రైతులను రోడ్లెక్కిన దుస్థితి తీరును చూసి రైతన్నలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా రజనీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వాలు వానాకాలపు పంటకు ముందే వివిధ రకాల ఎరువులు అవసరాన్ని బట్టి తెప్పించుకొని నిలువ చేసుకోలేదని ప్రశ్నించారు. షాపుల ముందు గంటల తరబడి రైతులు యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడి అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా అందించవలసిన యూరియా ప్రైవేటు డీలర్లకు ఎట్లా అందిస్తున్నారని ప్రభుత్వాన్ని, అధికారులను ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం బ్లాక్ మార్కెట్ ను అరికట్టాలని అధిక డబ్బులు తీసుకుంటున్న డీలర్లపై చర్యలు తీసుకోని, వారి లైసెన్సులు రద్దు చేయాలన్నారు. ఇప్పటికైనా రైతులకు సరిపడు యూరియాను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు బోరగని రాజు, పోతుగంటి సాంబయ్య, రాజయ్య, రవీందర్, మొగిలి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# తోటి ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం

కొత్తపల్లిగోరి(రేగొండ), సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ (సూర్య): తోటి ఆటో డ్రైవర్ కుటుంబానికి అండగా నిలుస్తూ ఆటో యూనియన్ సభ్యులు ఆదర్శంగా నిలిచారు. కొత్తపల్లిగోరి మండలం సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన బుగులోని వెంకటేశ్వరస్వామి ఆటో యూనియన్ సభ్యుడు కొండ రాజేశ్వర్ తండ్రి ధర్మయ్య ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని యూనియన్ నాయకులు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ సభ్యులు కలసి రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు. మీ కుటుంబానికి మేమున్నామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు పోతిరెడ్డి సాంబయ్య, ఉపాధ్యక్షుడు బొంగు బిక్షపతి, ఖజాంచి మార్క కమలాకర్ ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ఒక అవకాశవాది



## రాష్ట్రంలో రేవంత్ రెడ్డి రాక్షసానందం పొందుతున్నాడు

## కాంగ్రెస్ ప్రభుత్వం కూలి పోతుందన్నది కడియం శ్రీహరే

## స్పీకర్ వెంటనే కడియం శ్రీహరిని డిస్ క్వాలిఫై చేయాలి

## బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య

స్టేషన్ ఘనపూర్,(చిల్పూర్), సెప్టెంబర్11,మేజర్ న్యూస్(సూర్య): రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి రాక్షస ఆనందం పొందుతున్నాడని బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య విమర్శించారు. ఊరూరికి బీఆర్ఎస్ సంక్షేమాలు,ఇంటింటికి కేసీఆర్ పథకాల కార్యక్రమంలో భాగంగాగురువారం చిల్పూర్ మండలంలోని కొండాపూర్,శ్రీపతిపల్లి,లింగం పల్లి,మల్కాపూర్,వెంకటాద్రిపేట,చిల్పూర్,వెంకటేశ్వర పల్లి,తీగల తండా, రాజవరం,చిన్న పెండ్యాల గ్రామాల్లో రాజయ్య పర్యటించారు.ఈ సందర్భంగాచిల్పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఒక అవకాశవాదని పార్టీ మారిన వారిని పిచ్చి కుక్కలను కొట్టినట్టు రాళ్లతో కొట్టమన్న రేవంత్ రెడ్డి సిగ్గు శరం లేకుండా ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ పార్టీ ఫిరాయించిన వారిని అక్కున చేర్చుకున్నాడని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని జోస్యం చెప్పిన కడియం శ్రీహరినికాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం సిగ్గు చేటన్నారు. కడియం అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ పార్టీలో చేరననడం హాస్యాస్పదమన్నారు.ఇవాళ బలి పశువు అయింది కడియం శ్రీహరేనని పేర్కొన్నారు.ఆయన నియోజకవర్గ ప్రజలను కుదవ పెట్టి రేవంత్ రెడ్డికి అమ్ముడు పోయాడని ఎద్దేవాచేశారు. ఆయన ముందు ఎవరైనా నవ్వినా తెల్ల బట్టలు వేసుకున్న ఓర్చుకోడని ఆరోపించారు.కడియం పప్పులు ఉడికే రోజులు పోయాయనిగవాయ్ ఇచ్చిన తీర్పుపై నమ్మకం ఉంటే స్పీకర్ వెంటనే కడియం శ్రీహరి ని డిస్ క్వాలిఫై చేయాలని డిమాండ్ చేశారు.డిస్ క్వాలిఫై చేయకపోతే స్పీకర్ ను చట్ట పరిధిలోకి లాగుతామని హెచ్చరించారు.చిన్న పెండ్యాల గ్రామంలో రాజయ్య మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పార్టీ ఫిరాయించిన 9 మంది ఎమ్మెల్యేలను పిలిచి మాట్లాడడం జరిగిందన్నారు.బై ఎలక్షన్స్ వస్తాయనే భయంతో కడియం శ్రీహరికి పిరికి జ్వరం పట్టిందన్నారు.ఆయన 30 సంవత్సరాలు ఘనపూర్ నియోజకవర్గ ప్రజలను హరిగోసపెట్టాడన్నారు. అక్రమ కేసులు పెట్టి , నకిలీ ఎన్కౌంటర్లు చేయించిన ఘనత ఘనత కడియందని ఆరోపించారు.

ఉన్నత పదవులు ఇచ్చిన కెసిఆర్ పై గౌరవం లేకుండా బిడ్డ కోసం , పైసల కోసం పార్టీ మారి అభివృద్ధి కోసం పార్టీ మారిన అని చెప్పడం సిగ్గుచేన్నారు.బై ఎలక్షల్లో కడియం శ్రీహరిని ఓడించడాని గ్రామ గ్రామాన ప్రజలు బీఆర్ఎస్ కార్య కర్తలు కసిగా ఉన్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా గ్రంథాలయ సంస్థల మాజీ చైర్మన్ ఏడవెళ్లి కృష్ణారెడ్డి,మాజీ సర్పంచ్ ఉద్దేమారి రాజ్ కుమార్,నాయకులు కేశిరెడ్డి మనోజ్ రెడ్డి,కేశిరెడ్డి రాకేష్ రెడ్డి,కేశిరెడ్డి విజయరెడ్డి,కనకం వెంకన్న,జనగాం యాదగిరి, రవిచంద్ర, ఆకుల కుమార్,రంగు రవి గౌడ్,శ్రీనివాస్ మాజీ మార్కెట్ డైరెక్టర్ రాజన్ బాబు,రంగు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# దామెర కుంట బాలికల గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్



కాటారం, సెప్టెంబర్ 12, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం దామరకుంట గ్రామపంచాయతీ పరిధిలోని టి జి ఎస్ డబ్ల్యు ఆర్ పాఠశాలను దామరకుంట స్పెషల్ ఆఫీసర్ ఆర్ డబ్ల్యు ఎస్ (ఏఈ) రాజశేఖర్ ఆకస్మిక తనిఖీలు చేశారు. పాఠశాలలోని విద్యార్థులు చదువుకునే తరగతి గదులు, నిద్రించ గదులు, మరుగుదొడ్లు పాఠశాల ఆవరణలో ఆయన పరిశీలించారు. వంటగదిని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడి, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. పాఠశాల ఆవరణలో చక్కని పారిశుధ్యం నిర్వహించి విద్యార్థులు రోగుల భారీ నుండి పడకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వంట గదులను పరిశుభ్రంగా ఉంచుతూ ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సకాలంలో సిలబస్ పూర్తి చేసి ప్రతి విద్యార్థి పై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. అనారోగ్యంతో ఉన్న విద్యార్థులకు



వేగంగా పునర్దించుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

చిట్యాల, సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేయుచున్న గడ్డం శంకర్ కు గురువారం ఎంఈఓ కోడెపాక రఘుపతి, పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల శంకర్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందారు. ఉత్తమ బోధన, క్రమశిక్షణ, వృత్తి నిబద్ధతే శంకర్ కు ఈ పురస్కారం లభించేందుకు తోడ్పాడ్డాయని, భవిష్యత్తులో మరెన్నో పురస్కారాలు పొందాలని తోటి ఉపాధ్యాయులు అభిలాషించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రధానోపాధ్యా యు లు శ్రీరామ్ రఘుపతి, ఉపాధ్యాయులు రామ్ నారాయణ, బుర్ర సదయ్య, బొమ్మ రాజమౌళి, కూచనపల్లి శ్రీనివాస్, సరళాదేవి, నీలిమా, ఉస్మాన్ అలీ, సూదం సాంబమూర్తి, మౌనిక, బుజ్జమ్మ పాల్గొన్నారు.

## రేపు హనుమకొండలో న్యాయవాది పరిషత్ సదస్సు

## హాజరు కానున్న హైకోర్టు జడ్జి జస్టిస్ కె.లక్ష్మణ్

వరంగల్ లీగల్: సెప్టెంబర్ 11: మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ రాష్ట్ర న్యాయవాది పరిషత్ (సింపోజియం) సదస్సును శనివారం హనుమకొండ డిసిసిబి భవన్ సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేసినట్లు న్యాయవాది పరిషత్ వరంగల్, హనుమకొండ యూనిట్ అధ్యక్షులు న్యాయవాది చొల్లేటి రామకృష్ణ గురువారం తెలిపారు. ఆంటీ కరప్షన్ లాస్- ప్రాక్టీస్-ప్రొసీజర్ అంశంపై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తారని, ఈ కార్యక్రమానికి వరంగల్ హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు వి బి నిర్మల గీతాంబా, డాక్టర్ కె పట్టాభి రామారావు, ఇరు జిల్లాల బార్ అసోసియేషన్ ల అధ్యక్షులు సహా పలువురు సీనియర్ న్యాయవాదులు హాజరు కానున్నట్లు తెలుపుతూ, తెలంగాణ రాష్ట్ర న్యాయవాది పరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు ఎల్. ప్రభాకర్ రెడ్డి,శ్యాంశాని సునీల్ సదస్సును నిర్వహిస్తారని,సదస్సులో న్యాయవాదులు పాల్గొని విజయవంతం చేయాలని రామకృష్ణ కోరారు.

## జనవిజ్ఞాన వేదికలో సభ్యులుగా చేరండి

## జెవివి మండల కన్వీనర్ నర్సింగ్



గణపురం రూరల్ సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ సూర్య:జనవిజ్ఞాన వేదికలో సభ్యులుగా చేరాలని జెవివిమండల కన్వీనర్ నర్సింగ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోజన విజ్ఞాన వేదిక మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సైన్స్ ఉద్యమం లో వివిధ వర్గాల ప్రజలు మేధావులు, అధికారులు, పోలీసులు, డాక్టర్స్, లాయర్స్, టీచర్స్, విద్యార్థులు, యువజనులు, మహిళలు, కార్మికులు, ప్రజా ప్రతి నిధులు అందరిని లో సభ్యులుగా చేర్పిస్తూ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జె వి వి వాలంటీర్స్ మండల కేంద్రం లో ఉన్న ఫ్రొబెల్ హై స్కూల్ ను సందర్శించారు ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ ల్యాదల్ల కృష్ణ గౌడ్ జన విజ్ఞాన వేదిక ను ఉద్దేశించి మాట్లాడుతూ చెకుముకి టాలెంట్ టెస్ట్ , చెకుముకి బాలల సైన్స్ మాస పత్రిక ప్రశ్నించే తత్త్వం, సమాజం పట్ల బాధ్యత ను, దేశాన్ని ప్రపంచంలో విజ్ఞాన, ఆర్థిక, సామాజిక రంగంలో తోడు పడుతుందన్నారు. ఈ కార్యక్రమం లోఅంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు, వాలంటీర్ శనిగరపు రాజేందర్ వివిధ స్కూల్స్, కాలేజీ ల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్, లెక్చరర్స్, ఉపాధ్యాయినిలు , ఉపాధ్యాయులు జగన్, శంకర్, యాదగిరి వాలెంటీర్స్ శంకర్,, చందు,హరి ప్రసాద్, వేణు, నితీష్,,దేవేందర్, పాల్గొన్నారు.

## గ్రామస్థులు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**- ఏఎన్ఎం వసంత**



**దేవరుప్పుల సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య):** వర్షాకాలంలో వచ్చే వ్యాధులను అరికట్టేందుకు గ్రామాల్లో నిర్వహించే వైద్య శిబిరాలను గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని ఏఎన్ఎం వసంత కోరారు. గురువారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవితేజ ఆధ్వర్యంలో దేవరుప్పుల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎన్ఎం వసంత మాట్లాడుతూ గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి జ్వర పీడితులను గుర్తించి వారికి డెంగ్యూ మలేరియా పరీక్షలు నిర్వహించగా వ్యాధి నిర్ధారణ కాలేదన్నారు. వైద్య శిబిరంలో అసంక్రమిత వ్యాధులైన బీపి, షుగర్ వ్యాధి గ్రస్తులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశామన్నారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే పి.హెచ్.సి, పల్లె దవఖానకు వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. వర్షాకాలం వ్యాధులపై ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు వహించాలన్నారు. ఇంటి పరిసరాల్లో నీటిని నిలువ ఉంచకూడదని, పరిశుభ్రత పాటించాలని, కాచిన వేడి నీళ్లను మాత్రమే తాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు అనిత జ్యోతి పుష్ప రమణమ్మ పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు ప్రధానోపాధ్యాయులకు బెస్ట్ టీచర్ అవార్డు

**శాలువాతో సత్కరించిన జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులు**







**జనగామ, సెప్టెంబర్ 11 లింగాలగణపురం మెజర్ న్యూస్ (సూర్య)** జనగామ లింగాలగణపురం మండలం కళ్లెం గ్రామం లోని ప్రభుత్వ హై స్కూల్ , ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులకు జిల్లా బెస్ట్ టీచర్ అవార్డు వచ్చినందున జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులు ఇద్దరు ప్రధానోపాధ్యాయులను శాలువాతో సత్కరించి వారి కోరిక మేరకు విద్యార్థులకు కంప్యూటర్ ఆపరేటింగ్ కోసం మూడు నెలలకు సంబంధించిన రీఛార్జ్ డబ్బులు డొనేట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ముమ్మడి శ్రీనివాస్, కళ్లెం టెంపుల్ చైర్మన్ ఆంజనేయులు, యూత్ సభ్యులు హరీష్ ,సాయి, వంశీ ,ఆలీ జన్నయ్య, కన్ని, తదితరులు పాల్గొన్నారు

# చరిత్రను వక్రీకరిస్తున్నా మతతత్వ శక్తులు




### సిపిఐ జిల్లా కార్యదర్శి అజయ్ సారథి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుధాకర్ రెడ్డి

**డోర్నకల్ సెప్టెంబర్ 11: మేజర్ న్యూస్ (సూర్య):** వీరతెలంగాణ విప్లవోద్యమ చరిత్రను మతతత్వ శక్తులు వక్రీకరిస్తున్నాయని, చరిత్రను హైజాక్ చేసే పనిలో బూర్జువ పాలక పార్టీలు ఉన్నాయని సిపిఐ నాయకులు అజయ్ సారథి సుధాకర్ రెడ్డి అన్నారు.నేడు డోర్నకల్ మండలం పెరుమాండ్ల సంకీస గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై అమరవీరులకు నివాళులర్పించి వీర తెలంగాణ విప్లవోద్యమానికి నాంది పలికిన వీరవనిత ఐలమ్మ అని,ఐలమ్మ పోరాట స్ఫూర్తిని నేటి యువతరం కొనసాగించాలని అన్నారు భూమికోసం, భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం ఆంధ్రమహాసభ నాయకత్వంలో ఎర్రజెండా నీడన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటాన్ని నిర్మించారని తెలిపారు.దొర నీ బాంచన్ కాల్మొక్త అనే రోజుల్లో దొరలకు వ్యతిరేకంగా ఐలమ్మ తిరుగుబాటు చేయడం స్ఫూర్తిదయ కమన్నారు. ఐలమ్మకొనసాగించిన భూపోరాటం,భూసంస్కరణ లకు దారితీసిందని,రాజకీయ ఎజెండాలో భూమి సమస్య ప్రధానఎజెండాగా నిలిచిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఫలితంగా మూడు వేల గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాలు ఏర్పడ్డాయని,10లక్షల ఎకరాలు భూమి ప్రజలకు పంచబడిందని,4,000 మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. నేడు మతోన్మాద శక్తులు వాస్తవ చరిత్రను మరుగున పడేస్తున్నారని, చరిత్రను మసిపోసి మారేడు కాయ చేసే విధంగా ప్రయత్నిస్తున్నారని తెలిపారు.హిందువులకు ముస్లింలకు మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తూ రాజకీయంగా లబ్ధి పొందాలని బిజెపి ప్రయత్నిస్తుందని విమర్శించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఎలాంటి సంబంధం లేని పాలకవర్గాల కుట్రలను కుతంత్రాలను ప్రజలు గమనించాలని కోరారు మతతత్వ శక్తుల ప్రాబల్యం పెరుగుతుందని దానిని నిలువరించడమే అమరవీరులకు నివాళి అని అన్నారు.సాయిధ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులేనని ఇది జగమెరిగిన సత్యం అని ఆయన అన్నారు అమరవీరుల త్యాగాలను ఎత్తిపెట్టాలని, వారి ఆశయ సాధన కోసం సమరశీల ఉద్యమాలు నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కట్టెబోయిన శ్రీనివాస్, కర్ణం.రాజన్న,నెల్లూరు నాగేశ్వరరావు,తురక రమేష్ ప్రభేష్ మరియు నియోజకవర్గ నేతలు, మండల నాయకులు గ్రామ నాయకులు పాల్గొన్నారు

# ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలి



**జనగామ టౌన్ సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ సూర్య** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జనగామ జిల్లా ఆధ్వర్యంలో, పెండింగ్ లో 8500వేల కోట్లు ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ విడుదల చేయాలని కలెక్టరేట్ ముట్టడికి పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ గుంటుపల్లి కార్తీక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు రావలసినటువంటి స్కాలర్షిప్ లను విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారు. పేద మధ్యతరగతి విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉండే ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ బకాయిలు, విడుదల చేయకపోవడంతో వారు చదువులకు దూరమవుతున్నారు. పై తరగతిలకు వెళ్లాలంటే వారి యొక్క సర్టిఫికెట్ కళాశాల యజమాన్యాలు ఇవ్వకపోవడంతో ఆందోళన గురవుతున్నారు. విద్యార్థులు, ఇబ్బందులు పడతా ఉంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం విద్యార్థులను, పట్టించుకోకుండా విద్యార్థి, వ్యతిరేక విధానాలతో ముందుకు పోతుంది. ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒకటే హెచ్చరిస్తున్నాం వెంటనే విద్య రంగ సమస్యలను పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో ఏబీవీపీ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు తెలియజేస్తుంది అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సాయి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేందర్, వంశీ, సాయి చరణ్, రాహుల్ దుర్గ ప్రసాద్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**- ఎం జె పి గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆత్మకూరు మండల అభివృద్ధి అధికారి యమ్ శ్రీనివాస్ రెడ్డి**





**ఆత్మకూరు సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ (సూర్య):** గురువారం ఆత్మకూరు మండలంలోని గూడెప్పాడ్ గ్రామ శివారులోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల (పెద్దాపూర్) పాఠశాలను ఆత్మకూరు మండల అభివృద్ధి అధికారి ఎం శ్రీనివాసరెడ్డి తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా రైస్ గది,వంటసామాగ్రి గది,వంట గది,కూరగాయలను మరియు డైనింగ్ హాల్ ను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.తదుపరి రికార్డుల పరిశీలన చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.అనంతరం పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి తగు సలహాలు,సూచనలు చేశారు.



# పీవీ విజ్ఞాన కేంద్రం పనులు త్వరగా పూర్తి చేయాలి

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్**

**- జాతీయ రహదారి పనులను పరిశీలించిన కలెక్టర్**






**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 11(మేజర్ న్యూస్ సూర్య):** పీవీ విజ్ఞాన కేంద్రం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వంగర గ్రామంలో నిర్మించిన పీవీ విజ్ఞాన కేంద్రం పనులను ఆమె గురువారం పరిశీలించారు. విజ్ఞాన కేంద్రంలో ఆడిటోరియం, సైన్స్ మ్యూజియం, ఫోటో గ్యాలరీ, మెడిటేషన్ సెంటర్ వంటివి ఉండగా, వాటిని నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. అంతకుముందు ముల్కనూర్ లో జాతీయ రహదారి పనులను పరిశీలించారు. సెంట్రల్ లైటింగ్, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్డు డివైడర్ పనులను త్వరగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఆమె వెంట ఎమ్మార్వో రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఏపీవో కుమారస్వామి, ఎంపీఓ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి వినయ్, పర్యాటకశాఖ, జాతీయ రహదారుల శాఖ అధికారులు ఉన్నారు.



# విష జ్వరాలతో అప్రమత్తంగా ఉండాలి : డా. ప్రదీప్ రెడ్డి



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 11(మేజర్ న్యూస్ సూర్య):** భీమదేవరపల్లి మండలంలో విష జ్వరాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ముల్కనూర్ గ్రామంలోని బీసీ కాలనీ, ఎస్సీ బాలుర వసతి గృహంలో ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డా. ప్రదీప్ రెడ్డి జ్వర పీడితులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విష జ్వరాలతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై కాలనీవాసులకు అవగాహన కల్పించారు. మురుగునీరు నిలువ ఉన్నట్లయితే, దోమలు చేరి వ్యాధులు ప్రభలే అవకాశం ఉందన్నారు. పరిసరాల్లోని పిచ్చి మొక్కలను తొలగించాలని, ఇంటి పరిసరాలలో ఎలాంటి చెత్తాచెదారం లేకుండా ఉంటే వ్యాధులను నివారించవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. మౌనిక, సూపర్వైజర్ రాజయ్య, ఏఎన్ఎం లు కళ, వనజ, స్వరూప, ఆరోగ్య కార్యకర్త రాజు, ఆశా కార్యకర్తలు రజిని, జ్యోతి, అరుణ, అలేఖ్య పాల్గొన్నారు.

## గ్రామస్తులచే ఉపాధ్యాయులకు సన్మానం



**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి. సెప్టెంబర్ 11):-** జనగామ ప్రాథమిక పాఠశాల హన్మంతాపూర్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుక కార్యక్రమాన్ని దూడలు రమేష్ ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. వారిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని వారి సేవలను కొనియాడుతూ ఉపాధ్యాయులను అంగన్వాడి టీచర్లను, ఆయాలను విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.విద్యావతి ,గుర్రాల కరుణాకర్, అంగన్వాడి సూపర్వైజర్ సునీత టీచర్లు మమత, సంధ్య ఆయాలు అనిత, స్వప్న, అయిలమ్మ గ్రామస్తులు ఇట్టబోయిన రాజు, రాయరపు నాగరాజు, యాట క్రాంతి, సాయి ప్రవీణ్ పాల్గొన్నారు.

## నూతన గ్రామ పరిపాలన అధికారిగా (జిపివో) బాధ్యతలు స్వీకరణ

**- నూతన జీపివో అంబాల శ్రీధర్ గౌడ్**



**దేవరుప్పుల సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య):** గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను పటిష్టం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గ్రామ పరిపాలన అధికారులను నియమించిన విషయం విధితమే. అందులో భాగంగానే గురువారం దేవరుప్పుల గ్రామానికి నూతన గ్రామ పరిపాలన అధికారిగా (జీపివో) బాధ్యతలు స్వీకరించిన అంబాల శ్రీధర్ గౌడ్. ఈ సందర్భంగా నూతన జీపివో మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పరిపాలనను సమర్థవంతంగా నిర్వహించడానికి, ప్రభుత్వ విధివిధానాలను ప్రజలకు చేరువేయడంలో కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను, రెవెన్యూ సంబంధిత సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని, గ్రామస్తులకు రెవెన్యూ సేవలను మరింత అందుబాటులోకి తేవడానికి గ్రామ పరిపాలనను సమర్థవంతంగా నిర్వహిస్తానని, అన్ని వర్గాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. అనంతరం రైతుల వద్ద నుండి భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు.

# అడవిని సంరక్షించడం మనందరి బాధ్యత

## - ఎఫ్ డి ఓ చంద్రశేఖర రావు




**గూడూరు సెప్టెంబర్ 11 (మేజర్ న్యూస్ సూర్య):** అడవిని సంరక్షించడం మనందరి బాధ్యత అని ఎఫ్ డి ఓ చంద్రశేఖర రావు అన్నారు గురువారం రోజున అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగామండల కేంద్రంలోని అడవి కార్యాలయంలో ఏ సి ఎఫ్ ఎఫ్ డి ఓ చంద్రశేఖర రావు ఎఫ్ఆర్ఓ బి సురేష్ లు అటవీ సంరక్షణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళు లర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోప్రతి సంవత్సరం సెప్టెంబర్ 11న అటవీ సంరక్షణ అమరవీరుల దినోత్సవం అడవి



సంరక్షణకోసం ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 11న అమరవీరుల దినోత్సవం జరుపుకుంటారని తెలంగాణలో అటవీ సంరక్షణ కోసం సుమారు 60 మంది అటవీ అధికారులు ప్రాణాలర్పించారని ఎంతోమంది అటవీ కోసం ప్రాణాలర్పించారని అడవిని రక్షించడం మనందరి బాధ్యత అని మనందరం కూడా అడవిని కాపాడుకోవడం వలన క్లౌడ్ బరెస్టింగ్ లాంటి అనర్ధాల నుండి రక్షించబడతామని పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మండల అడవి శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజారోగ్యం పై అధికారులు దృష్టి పెట్టాలి

## - పాఠశాలల్లో, వసతి గృహాలల్లో విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందించాలి
## - జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**గూడూరు సెప్టెంబర్ 11 (మేజర్ న్యూస్ సూర్య):** గూడూరు సెప్ ప్రజారోగ్యంపై అధికారులు దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ అద్విత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ గూడూరు మండలం లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, మండల ప్రాథమిక పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు వచ్చే పేషెంట్ లకు సరిపడా మందులు ఉండేలా వైద్యాధికారులు తగు చర్యలు చేపట్టాలని, సీజనల్ వ్యాధులకు సంబంధించిన మెడిసిన్ అందు బాటులో ఉంచుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలో పేషేంట్ లకు అందుతున్న వైద్య సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ప్రాంగణంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అనంతరం మండలంలోని ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టిక ఆహారం అందించాలని అన్నారు. అక్కడ విద్యార్థులతో మాట్లాడి మెనూ ప్రకారం భోజనం వడ్డిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కస్తూరిబా గాంధీ గురుకుల బాలికల విద్యాలయం లోని వంటగదిని, విద్యార్థుల వసతి గదులను, విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజన సదుపాయాలపై పరిశీలించారు. విద్యార్థుల యొక్క గదులు పరిశుభ్రంగా ఉండాలని మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన ఆహారాన్ని అందించాలని చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు నాగ భవాని సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.





# పచ్చదనం పరిశుభ్రత కోసం కృషి



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 11(మేజర్ న్యూస్ సూర్య):** పాఠశాల పరిసరాలు పచ్చదనం పరిశుభ్రతతో ఉండేందుకు కృషి చేస్తున్నామని ప్రధానోపాధ్యాయురాలు పుల్ల ప్రభావతి అన్నారు. గురువారం సామూహిక మొక్కల పెంపకం కార్యక్రమంలో భాగంగా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆవరణలో విద్యార్థులతో కలిసి ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు స్వచ్ఛమైన వాతావరణం అందించడమే లక్ష్యంగా మొక్కలు నాటినట్లు పేర్కొన్నారు. నాటిన మొక్కలకు ప్రతిరోజు నీరు పోసి సంరక్షించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి, రామానుజం, సుకన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# చీరల పంపిణీ



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 11(మేజర్ న్యూస్ సూర్య):** భీమదేవరపల్లి మండలంలోని పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు, స్కావెంజర్లకు చీరలు పంపిణీ చేశారు. హుజురాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని 6 ఉన్నత పాఠశాలలు,17 ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న మొత్తం 65 మంది కార్మికులకు ట్రస్టు నిర్వాహకుడు గంగిశెట్టి జగదీశ్వర్, ఎంఈఓ సునీత రాణి తో కలిసి వారికి చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ సునీత రాణి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు ఎంతో కష్టపడి, విద్యార్థుల కోసం శ్రద్ధగా పనిచేస్తున్నారని, వారిని ప్రోత్సహించే ఈ కార్యక్రమాన్ని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎన్. భాస్కర్ రెడ్డి, వి. వసంతారావు, బి. శంకర్, ఈ. సురేందర్, వి. ప్రియదర్శిని, పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్



**బచ్చన్నపేట సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య)** బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన గడ్డల శోభ అనారోగ్యంతో నీలిమ ఆసుపత్రిలో చేరిగా విషయం తెలుసుకొని ఆసుపత్రికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి వైద్య ఖర్చులకు గాను 5000 ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్ మాలాంటి పేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందించడంలో ఎప్పుడూ ముందుంటాడని కుటుంబ సభ్యులు శివకుమార్ కి ధన్యవాదాలు తెలిపారు. అతనితోపాటు మల్గ అనిల్ చల్ల మంజరేకర్, మైల వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల మానసిక ఉల్లాసాన్ని పి.ఈ.టి.లు సేవలందించాలి



**జనగామ, సెప్టెంబర్ 11 లింగాలఘణపురం (మేజర్ న్యూస్ సూర్య) :** లింగాల ఘన్పూర్ మండలం నెలుట్ల ఉన్నత పాఠశాలలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ వ్యాయామ ఉపాధ్యాయులకు 2025-26 విద్యా సంవత్సరం నుండి నూతనంగా ప్రారంభించిన పాఠశాల సముదాయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులకు డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ లు వివరించిన అంశాలను తరగతిలో అదనపు కలెక్టర్ పరిశీలించారు.ఆ అంశాలలో ముఖ్యంగా యోగ, మెడిటేషన్ ప్రక్రియలను గురించి ఉపాధ్యాయులకు తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు రోజు యోగా,ధ్యానం పై అవగాహన కల్పించాలని, తద్వారా విద్యార్థులు మానసికంగా, ఆరోగ్యంగా ఉండి రోజువారి పాఠ్యాంశాలను అర్థం చేసుకొని అవగాహన చేసుకుంటారని చెప్పారు.యోగ, మెడిటేషన్ ప్రక్రియ ల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, చదువు కోవాలన్న శ్రద్ధ ,మానసిక పరిపక్వత పెరిగి పాఠ్యాంశాలపై ఆసక్తి పెంచుకుంటారన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ ప్రారంభించిన దిక్సూచి కార్యక్రమం గురించి కూడా ఉపాధ్యాయులకు వివరించి ప్రతిరోజు 30 నిమిషాలు అన్ని పాఠశాలల విద్యార్థులకు వివరించాలని చెప్పారు.అలాగే వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులను భౌతికంగా, మానసికంగా, సామాజికంగా,ఆరోగ్యంగా తీర్చి దిద్దడంలో ప్రధాన పాత్ర పోషించాలన్నారు.ప్రతిరోజు అన్ని పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు చురుకుగా ఉండి విద్యార్థులకు ప్రేరణ అందించాలని అందుకు ముందుగా వారందరు ఫిజికల్ తో ఉండాలని అప్పుడు మాత్రమే విద్యార్థులకు స్ఫూర్తి గా నిలుస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎఎమ్ఓ శ్రీనివాస్, ఎంఇఓ విష్ణుమూర్తి, డిఆర్పిలు మనోజ్, హనుమంతరావు, అశోక్, సంగీత మాధురి,దిలీప్, జనగాం డివిజన్ ఉన్నత పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ప్రొసిడింగ్ ఆర్డర్ కాపీ ఇవ్వాలని

# బాధితుల ధర్నాకు సిపిఎం మద్దతు

**జనగామ టౌన్ సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ సూర్య** జనగామ పట్టణంలోని 400 సర్వే నెంబర్ ఇళ్ల స్థలాల భూమిలో ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ అయ్యి పునాది లెవెల్ పూర్తి చేసిన గాజుల అంజలికి ఇందిరమ్మ ఇల్లు బిల్లు విడుదల చేయాలని అలాగే ప్రభుత్వ నిబంధన ప్రకారం ఎల్ఆర్ఎస్ కట్టిన బాధిత ప్లాట్ ఓనర్లకు ఎల్ఆర్ఎస్ అప్రూవల్ పోస్టింగ్ ఆర్డర్ కాపీ ఇవ్వాలని బాధితులు మున్సిపల్ కార్యాలయం ముందు చేపడుతున్న ధర్నాకు సిపిఎం మద్దతు తెలియజేసింది. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి మాట్లాడుతూ 2006 సంవత్సరంలో జనగామ పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ ఎండి ఇబ్రహీం భూమిని ప్లాట్లు చేసి విక్రయించగా పేదలు రిక్షా కార్మికులు హమాలి కార్మికులు భవన నిర్మాణ కార్మికులు గుమస్తాలు ఒంటరి మహిళలు ప్రైవేటు గుమస్తాలు చిన్న సన్నకారు రైతులు ప్లాట్లు కొనుక్కున్నారు.ఎవరి ప్లాట్ లో వారు కబ్జా కూడా కలిగి ఉన్నారు.కానీ ధర్మ కృష్ణారెడ్డి అనే భూస్వామి 383 సర్వే నెంబర్లు పట్టా కలిగి ఉండి అక్రమంగా 400 సర్వే నెంబర్ పట్టాలోకి చొరబడి పేదలని ఇబ్బంది పెడుతున్నాడు.ఈ విషయం 2024 సంవత్సరంలో జనగామ డిఐ సర్వే నిర్వహించి బార్డర్ గెట్టు నిర్ణయించడం కూడా జరిగింది.కానీ మున్సిపల్ అధికారులను తప్పుదారి పట్టించి కృష్ణారెడ్డి పేదలను ఇబ్బంది పెడుతున్నాడు 400 సర్వే నెంబర్ పై ఎలాంటి కోర్టు ఆర్డర్ కేసులు కూడా లేవు కాని అవినీతికి పాల్పడిన మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు ధర్మ కృష్ణారెడ్డికి వత్తాసు పలుకుతూ పేదల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు.తక్షణం పేదలకు న్యాయం చేయాలని ఎవరి ప్లాట్లలో వారు ఇల్లు కట్టుకుంటే వాళ్లకు సహకరించాలని మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఇర్రి అహల్య జిల్లా కమిటీ సభ్యులు ఎండి అజారుద్దీన్ భూక్య చందు నాయక్ సీనియర్ నాయకులు రమావత్ నిత్య నాయక్ పట్టణ కమిటీ సభ్యులు బొట్ల శ్రావణ్ పందిళ్ళ కళ్యాణి కళ్యాణం లింగం మంగ వీరయ్య పల్లెర్ల లలిత పట్టణ నాయకులు పంతం సాయి ప్రసాద్ ముదినేపల్లి నితిన్ కోయల్ కార్ శ్రీనివాస్ బాధితులు గాజుల అంజలి బంద్రు సత్తయ్య ఎంద్రు మహదేవ్ కడకంచి స్వామి బొల్లు రామచందర్ తదితరులు పాల్గొన్నారు



## రాజిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కొమ్మూరి



**బచ్చన్నపేట సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య)** జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరు ప్రతాపరెడ్డి,ఇటీవల మృతి చెందిన తమ్మడపల్లి గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మూల రాజిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని నింపారు మరియు తమ్మడపల్లి గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి పయ్యావుల రాజు కు కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదం జరగగా వారిని విమర్శించి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఎలాంటి ఆపద వచ్చిన వారి వెంట ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజు యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరాజు,మాజీ ఎంపీటీసీ మహమ్మద్ మసూద్,బచ్చన్నపేట టౌన్ ప్రెసిడెంట్ మహాత్మాచారి,దత్రపు నరేష్, సందేల రాము, సద్ది నర్సిరెడ్డి,కొక్కలకొండ బాబు, ప్రకాష్ భాస్కర్ రెడ్డి,తమ్మడపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,మేకల రాజు స్థానిక రాజు, పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన రెవెన్యూ సిబ్బందికి తహశీల్దార్ సన్మానం



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,సెప్టెంబర్ 11.** మండల తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న రికార్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న నరేందర్,టీ.వెంకన్న,జూనియర్ అసిస్టెంట్ పని చేస్తున్న రాము, వై.వెంకన్నలకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ పరిపాలన అధికారుల విధులు నిర్వహించేందుకు బదిలీ, ప్రమోషన్లపై ఈనెల 9న వెళ్లినట్లు వారు తెలిపారు.తుర్క.వెంకన్న మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలోని కౌసల్య దేవి పల్లి,నరేందర్ గూడూరు మండలం బొద్దుగొండ గ్రామానికి,రాము,గోవిందా పురం,వై.వెంకన్న దామరవంచ వీరంతా గ్రామ పరిపాలన అధికారూలుగా వెళ్లినట్లు వారు తెలిపారు.గురువారం బదిలీపై వెళ్లిన రెవెన్యూ సిబ్బందికి మండల తాహశీల్దార్ నాగరాజు వారికి సన్మానం చేసి ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు సందీప్, ఉపేందర్,సీనియర్ అసిస్టెంట్ వెంకన్న, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, చిరంజీవి,ముత్తయ్య,శ్రీ వాస్తవ,భూ మాత ఆపరేటర్ జ్యోతి,స్వరూప, సర్వేయర్ దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులు విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తలు వహించాలి

### అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కె కవిత



**గూడూరు సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య):** రైతులు విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్త వహించాలని అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కే కవిత అన్నారు. గురువారం రోజున మండలంలోని అయోధ్యాపురం గ్రామంలో పొలం బాట కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏడీఈ కే కవిత రైతులతో మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తలు వహించాలని వ్యవసాయ పొలాల దగ్గర స్టార్టర్ లకు మోటార్ లకు ఎర్తింగ్ చేసుకోవాలని అలాగే ఇంటి దగ్గర కూడా ఎర్తింగ్ చేసుకోవాలని తెలిపారు. దుస్తువులు ఆరవేయడానికి ఐరన్ వైర్ వాడకూడదని చెప్పారు. అయోధ్యాపురం గ్రామంలోనీ రైతులకి ఉన్నటువంటి విద్యుత్ సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేలా ఏఈ కి సూచనలు అందించారు. ఈ వర్షాకాలంలో చెట్లు విరిగి లైన్ ల మీద పడడం లేదా లైన్ తెగి కింద పడిపోయినప్పుడు వెంటనే రైతులు తమ లైన్మెన్ లేదా ఏ ఈ కి సమాచారం అందించాలని కోరారు.విద్యుత్ ప్రమాదాల సమయం లో విద్యుత్ టోల్ ఫ్రీ నంబర్ 1912 ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ మెట్టు రామ్ లైన్ ఇన్స్పెక్టర్ రామ్ నరసయ్య ఏ ఎల్ ఎం రాకేష్, ఏ ఎల్ ఎం రామచందర్ ఇతర విద్యుత్ సిబ్బంది తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తగ్గిన జీఎస్టీ రేట్లు... పేద ప్రజలకు వరం

- దేశ ప్రజలకు ప్రధాని మోదీ శుభవార్త.
- సామాన్యుల జీవితాన్ని మరింత సులభతరంగా చేసేలా సరళీకృత జిఎస్టి విధానం.
- మధ్యతరగతి సంయుక్త బలం భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుంది.
- నైపుణ్యాభివృద్ధి తో భారత యువత స్వయం ఉపాధి రంగంలో ముందడుగు...
- బీమా పాలసీలపై జిఎస్టి ఎత్తివేత.. విద్యా సామాగ్రి ధరలు తగ్గింపు.
- దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే రోగులకు ఔషధ ఖర్చులు తగ్గింపు.
- కొత్త జీఎస్టీ రేట్లు రైతులకు ఎంతో మేలు...
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన బిజెపి నాయకులు.
- భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు దామెరుపుల చంద్రమౌళి.
- వరంగల్ జిల్లా కౌన్సిల్ మెంబర్ బుట్టి కుమారస్వామి.



**సంగెం, సెప్టెంబర్ 11(మేజర్ న్యూస్ సూర్య)** దేశ ప్రజలకు ప్రధాని మోదీ గొప్ప శుభవార్త చెప్పారని దీపావళి ముందు రెండింతల ఆనందాన్ని తీసుకురాబోతున్నది అంటూ వస్తు, సేవల పన్ను ( జిఎస్టి ) విధానంలో కొత్త తరం సంస్కరణలను తీసుకువస్తున్నామని ఆయన వెల్లడించారని భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు దామెరుపుల చంద్రమౌళి అన్నారు గురువారం రోజు మండలంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో జిల్లా నాయకులతోపాటు మండల నాయకులు కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దామెరుపుల చంద్రమౌళి మాట్లాడుతూ.... పేద ప్రజలకు అందుబాటులోకి జీఎస్టీ తీసుకురావడంతో దేశ ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని ,సామాన్యులపై భారం తగ్గించేలా పన్నుల్లో భారీగా కోత పెట్టనున్నామని, దీపావళి కానుకగా ఇవ్వబోతున్నామని ఎర్రకోట వేదికగా ప్రకటించారని పలు రాష్ట్రాలతో చర్చించి జీఎస్టీలో కీలకమైన మార్పులు, చేర్పులు చేస్తూ, సామాన్యులపై పన్ను భారాన్ని గణనీయంగా తగ్గించి, భారీ ఉపశమనాన్ని కలిగించేలా చేస్తున్నారని, వీటివల్ల చిన్న, మధ్య తరహా వ్యాపార సంస్థలకు, ఎంఎస్ఎంఈలకు భారీ ప్రయోజనం చేకూరుతుందని,జీఎస్టీ సంస్కరణల తర్వాత నిత్యావసర వస్తువుల ధరలు తగ్గి ప్రజలకు ఉపశమనం కలుగుతుందని, అదే సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుందని అన్నారు. అన్ని రంగాల్లోనూ సంస్కరణలు తెస్తుంది భారత ప్రభుత్వం. ఈవిషయంలో వెనకడుగు వేసేది లేదు. ఏ నిర్ణయం తీసుకున్నా దేశ హితం కోసమే. విధాన, నిర్మాణాత్మక, ఆర్థిక సంస్కరణల విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు. మార్పు అవసరమైన ప్రతిచోటా సంస్కరణలకు భారత్ సిద్ధంగా ఉంది. నగదు బదిలీ పథకం సామాన్య పేదలకు వరంగా మారింది. 25 కోట్ల మంది పేదలను దిగువ మధ్యతరగతి స్థాయికి తీసుకొచ్చింది. మధ్య తరగతి, దిగువ మధ్యతరగతి సంయుక్త బలం భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నది. నైపుణ్యాభివృద్ధితో భారత యువత స్వయం ఉపాధి రంగాల్లో ముందడుగు వేస్తున్నది. ఎంతోమంది త్యాగధనుల వల్ల మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. ఇప్పుడు మనం స్వయం సమృద్ధిని సాధించాలి. స్వయం సమృద్ధి అనే పదాన్ని మన నరనరాల్లో జీర్ణించుకోవాలి. స్వదేశీ అనే పదం బలహీనత కాదు, అది మన బలంగా చాటిచెప్పాలి. నాణ్యత విషయంలో రాజీపడొద్దని వ్యాపారులను అర్థిస్తున్నా. నాణ్యత అనేది మన దేశ బ్రాండ్ కావాలిని ' అది మోదీ ప్రభుత్వంతోనే సాధ్యమని ఆయన అన్నారు.



**బీమా పాలసీలపై విద్యా సామాగ్రి ధరలపై ప్రాణదార ఔషధాలపై జీఎస్టీ ఎత్తివేత.**



వరంగల్ జిల్లా కౌన్సిల్ మెంబర్ బుట్టి కుమారస్వామి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వ్యక్తిగత, టర్మ్, హెల్త్ బీమా పాలసీలపై 18% జీఎస్టీని పూర్తిగా తొలగించడం ఈ సంస్కరణలలో అతి ముఖ్యమైన అంశం. ఈ నిర్ణయం బీమా ప్రీమియంల ధరలను గణనీయంగా తగ్గిస్తుంది, దీనివల్ల సామాన్య ప్రజలు, ముఖ్యంగా మధ్యతరగతి, తక్కువ ఆదాయ వర్గాల వారు ఆరోగ్య, జీవన బీమాను సులభంగా కొనుగోలు చేయగలరు. వైద్య రంగంలో ద్రవ్యోల్బణం పెరుగుతున్న నేపథ్యంలో, ఈ చర్య ఆరోగ్య రక్షణను మరింత అందుబాటులోకి తెస్తుంది. బీమా సంస్థలు కూడా ఈ నిర్ణయాన్ని స్వాగతించాయి, ఎందుకంటే ఇది బీమా వ్యాప్తిని పెంచడానికి, 2047 నాటికి 'అందరికీ బీమా' లక్ష్యాన్ని సాధించడానికి దోహదపడుతుందని విద్యా సామగ్రి ధరలు తగ్గి, విద్య సరసమైనదిగా మారుతుంది. గ్రామీణ, తక్కువ ఆదాయ కుటుంబాలకు ఈ నిర్ణయం ప్రత్యేకంగా లబ్ధి చేకూరుస్తుంది, ఎందుకంటే విద్యా ఖర్చులు తగ్గడం వల్ల వారు తమ పిల్లల విద్యపై ఎక్కువ దృష్టి పెట్టగలరని అన్నారు.రకాల ప్రాణాధార ఔషధాలు, క్యాన్సర్ ఔషధాలు, అరుదైన వ్యాధులకు సంబంధించిన మందులపై 12% జీఎస్టీని తొలగించడం ఆరోగ్య రంగంలో మరో ముఖ్యమైన అడుగు. అదనంగా, రెండు ఇతర కీలక ఔషధాలపై 5% జీఎస్టీ కూడా రద్దు చేయబడింది. ఈ నిర్ణయం దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే రోగులకు ఔషధ ఖర్చులను తగ్గిస్తుంది, ముఖ్యంగా క్యాన్సర్, అరుదైన వ్యాధుల చికిత్సలో ఆర్థిక భారాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. ఈ చర్య ఔషధ సరసతను పెంచడమే కాక, ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో ప్రజల విశ్వాసాన్ని కూడా పెంపొందిస్తుందని అన్నారు.మధ్య తరహా రైతులకు, ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, పవర్ టిల్లర్లు వంటి వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ ని 18% నుండి 5%కి తగ్గించడం వల్ల ఉత్పత్తి ఖర్చులు తగ్గుతాయని, రైతుల లాభాలు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. వివిధ యంత్రాలపై వేల నుండి లక్ష రూపాయల వరకు పొదుపును నిర్దిష్ట చేస్తూ బయో-పురుగుమందులు సూక్ష్మ పోషకాలపై జిఎస్టి తగ్గింపు రసాయన వ్యవసాయం నుండి సేంద్రీయ వ్యవసాయం చేయడానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ప్రపంచంలోనే భారత్ ఎంతో గొప్ప దేశంగా ఎదగడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసే పనులు మర్చిపోకూడదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఫైండ్ల శ్యామ్ గుండేటి పవన్ సాయి, మండల ఉపాధ్యక్షులు ఇటుకల కరుణాకర్, ఉపాధ్యక్షులు నరసయ్య మండల కార్యదర్శిలు దాసరి కుమారస్వామి న్యాల రమేష్, గోగులోత్ అనిల్, జిల్లా నాయకులు భోగా కోటేశ్వర్, గొర్ల కాపర్ల కన్వీనర్ జక్క చేరాలు మండల నాయకులు భయగాని ఎల్ల గౌడ్ మాజీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పోశాల కిషోర్ మండలా నాయకులు నాలం చంద్రశేఖర్ గౌడ్ మండల నాయకులు భూక్య మల్లేష్ షాపూర్ పోలింగ్ బూత్ అధ్యక్షులు అల్లం కుమార్ స్వామి, గొల్లపల్లె పోలింగ్ బూత్ అధ్యక్షులు దాసరి నరేష్ మండల ఉపాధ్యక్షులు బుల్లబోయిన కుమార్ స్వామి లక్క లతా శ్రీనివాస్ వెంకటాపురం బూత్ అధ్యక్షులు బొమ్మగాని సాయి కృష్ణ, కొత్తకొండ యశ్వంత్, గుర్రం రాజు బానోత్ సతీష్ ఎస్. సురేష్ రమావత్ రమేష్, మండల కార్యవర్గ సభ్యులు భోగి సంపత్, మండలా కార్యవర్గ సభ్యులు హన్మకొండ స్వామి, మాజీ ఉపసర్పంచ్ మండల రాజా వీరు, గవిచర్ల పోలింగ్ బూత్ అధ్యక్షులు భాషాభాకా అశోక్ గవిచర్ల పోలింగ్ బూత్ అధ్యక్షులు రావుల రాజేష్ పోలింగ్ బూత్ అధ్యక్షులు రొట్టె రాంబాబు,పోలింగ్ బూత్ అధ్యక్షులు ఓదెల శంకర్, నల్లబెల్లి పోలింగ్ బూత్ అధ్యక్షులు చిర్రా బాబు, మండల కార్యవర్గ సభ్యులు అనుముల రాజు, పోలింగ్ బూత్ అధ్యక్షులు బెజ్జంకి రాజు, మహిళా మోర్చా మండల మాజీ అధ్యక్షురాలు రెడ్డబోయిన సారమ్మ పల్లార్గూడ పోలింగ్ బూత్ అధ్యక్షులు సింగారపు శ్రీను వంజరపల్లి పోలింగ్ బూత్ అధ్యక్షులు సముద్రాల రమేష్ కృష్ణానగర్ పోలింగ్ బూత్ అధ్యక్షులు దోమల రవి,లోహిత నాయకులు గరిక కుమారస్వామి, ఆశాలపల్లి పోలింగ్ అధ్యక్షులు బోనాల గోపాల్, పోలింగ్ బూత్ అధ్యక్షులు అబ్బరబోయిన ప్రభాకర్, కాపుల కనపర్తి పోలింగ్ బూత్ అధ్యక్షులు నల్లతీగల శ్రీనివాస్, భూత అధ్యక్షులు ఆవునూరి రాజు,పెంతల బిక్షపతి నల్లబెల్లి,వంజరపల్లి రాజేందర్,ముడిబోయిన పురుషోత్తం, తీగరాజు పల్లి బూత్ అధ్యక్షులు ఇంగే మురళీధర్ గౌడ్, శ్రీను, గుంటూరు పల్లి బూత్ అధ్యక్షులు నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# ఐఎఫ్‌టియు శిక్షణా తరగతులను జయప్రదం చేయండి



## - రాష్ట్ర నాయకులు ఏపూరి వీరభద్రం

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య, సెప్టెంబర్ 11.** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో సెప్టెంబర్ 13,14 తేదీలలో అమరవీరుల నగర్ లో జరగనున్న ఐఎఫ్ టియు రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఇఫ్టూ రాష్ట్ర నాయకులు ఏపూరి వీరభద్రం పిలుపునిచ్చారు. గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ సుమారు నాలుగున్నర దశాబ్దాల కార్మికోద్యమ చరిత్ర కలిగిన ఐఎఫ్ టియు చారిత్రాత్మకమైన బలమైన కార్మికోద్యమాలను నిర్మించిందని,అనేక సమరశీల పోరాటాలు నిర్వహించిందని, కార్మిక వర్గ సమస్యలపై స్థానికంగానూ రాష్ట్ర స్థాయి లోనూ స్వతంత్ర పోరాటాలను చేపట్టి కార్మికులకు విజయాలను సాధించి పెట్టిన చరిత్ర ఇఫ్ట్ కు ఉందన్నారు.మరోవైపు ఐక్య కార్యాచరణ ఉద్యమాలలో చురుకైన పాత్రను పోషించి, పలురకాల రంగాల్లోకి విస్తరించిందని,ఈ క్రమంలో త్యాగాలు, బలిదానాలను చేస్తూ రాజీలేని పోరాటాలు నిర్వహించిందని వారు పేర్కొన్నారు. 90వ దశకంలో ప్రారంభమైన సామ్రాజ్యవాద ప్రపంచీకరణ ఆర్థిక విధానాలు ముందుకు వచ్చాయని, ఈ నేపథ్యంలో నూతన పారిశ్రామిక విధానం రూపొందించారని, ఫలితంగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలలో మౌలిక మార్పులకు నరేంద్ర మోడీ ప్రభుత్వం పూనుకున్నదని,కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న 44 రకాల కార్మిక చట్టాలలో 29 రకాల చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ అమల్లోకి తెచ్చి కార్మికులకు అన్యాయం చేసిందని వారు విమర్శించారు. భారత రాజ్యాంగం ఆధారంగా వచ్చిన చట్టాలను ఉన్నత న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులను తుంగలో తొక్కి కనీస వేతనాలను సమాన పనికి సమాన వేతనాన్ని అమలు చేయాల్సిన ప్రభుత్వాలే, వాటిని అమలు చేయకుండా, కార్పొరేట్ కంపెనీల యాజమాన్లకు అనుకూలంగా వ్యవహరిస్తుందని వారు దుయ్యబట్టారు. అసమాన త్యాగాలతో సాధించుకున్న 8 గంటల పని దినం రద్దుకు కేంద్ర ప్రభుత్వం పూనుకొని కార్మికులకు తీరని ద్రోహం చేసిందని వారు విమర్శించారు.కార్మిక వర్గంలో సుమారు 43 కోట్ల మంది అసంఘటితరంగ కార్మికులకు ఎలాంటి చట్టాలు వర్తించక వెట్టిచాకిరి చేస్తున్నారని,బీడీ,ఆటో అండ్ మోటార్, హమాలీలు, పంచాయతీ, మున్సిపల్, భవన నిర్మాణ, స్కీం వర్కర్ల పరిస్థితులు మరింత అధ్వానంగా ఉన్నాయని, స్కీం వర్కర్లను కార్మికులుగా ఉద్యోగులుగా గుర్తించనీ దయనీయ స్థితి కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ శిక్షణా తరగతులలో కార్మికులు ఎదుర్కొంటున్న తక్షణ, దీర్ఘకాలిక సమస్యలపై మరిన్ని సమరశీల పోరాటాలకు సన్నద్ధం చేయటం కోసం తగిన ఉద్యమ కార్యాచరణను రూపొందించుకోవడం జరుగుతుందని వారు అన్నారు. ఈ సమావేశంలో ఏనుగుల మురళి,కొదుమూరి నాగేశ్వరరావు,ఊకే శేషు,యాకూబ్ పాషా, రాకేష్ పాల్గొన్నారు.

# ఖబర్దార్ తస్మాత్ జాగ్రత్త

**కొడకండ్ల,సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య)** ఎర్రబెల్లి పై అనుచితల వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నాయకులారా తస్మాత్ జాగ్రత్త బుధవారం టెక్స్టైల్ పార్క్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేసిన చిల్లర బ్యాచ్ కి చిరుతల్లా సమాధానమిచ్చిన టిఆర్ఎస్ నాయకులు బుధవారం రోజున పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు మరియు కొందరు కాంగ్రెస్ చిల్లర నాయకులు కొడకండ్ల టెక్స్టైల్స్ పార్క్ శిలాఫలకం దగ్గర మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు మీద అనుచిత వ్యాఖ్యలు చేసేముందు రాజేష్ నాయక్ ఒళ్ళు దగ్గర పెట్టుకొని,నీ స్థాయిని మరిచి మాట్లాడితే దేహశుద్ధి తప్పదు.కొడకండ్ల మండలంలో పద్మశాలిల కోరికపై టెక్స్ టైల్ పార్క్ కొరకు ? 61 కోట్ల 54లక్షల నిధులు మంజూరు చేయడమే గాక అట్టి టెక్స్టైల్ పార్కు కు అనువైన తొమ్మిది ఎకరాల భూమిని గుర్తించి హద్దులు ఏర్పాటు చేయడం కూడా జరిగింది.ఎన్నికల కోడ్ రావడం వల్ల అది ఆగిపోయింది. రాష్ట్రంలో అమలు కానీ 420 హామీలు ఇచ్చి నియోజకవర్గ ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ గద్దె నెక్కడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్న ఎన్నికల ముందు స్థానిక శాసనసభ్యురాలు కొడకండ్ల మండలం కేంద్రంలోని గ్రామపంచాయతీ ముందు ఎన్నో హామీలు ఇచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించి, ఎన్నికలలో ఓట్లు వేయించుకొని కొడకండ్ల మండల కేంద్రంలో తట్టెడు మట్టి పోయాక పోగా గత ప్రభుత్వం 2022-23 సంవత్సరంలో మాజీ మంత్రి వర్యులు మంజూరు చేసిన నిధుల శిలాఫలకాలు వేసి ఉన్న పక్కనే ఇప్పుడు మీరు శిలాఫలకాలు వేసి మేము మంజూరు చేసినామని జబ్బలు చరుచుకోవడం సిగ్గు చేటు, ఎన్ని నక్కజిత్తుల వేషాలు వేసిన మీరు నియోజక వర్గంలో చేసిన మోసాలు , మీరు చేపట్టిన స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఎక్కడ వేసిన గొంగడిలాగా అక్కడే ఉన్నది. మీ మోసాలన్నీ ప్రజలు గమనిస్తూ ఉండడమే కాక మిమ్ములను తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. ఇప్పటికే అన్ని గ్రామాల్లో స్థానిక సభ్యురాలిని మరియు మీ పార్టీని సొంత పార్టీ నేతలే చీదరించుకుంటున్నారు. మీకు ఇంకా బుద్ధి రావడం లేదు.లంబాడీల హక్కులు కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తుంటే వాటిపైన మాట్లాడకుండా ఈ చిల్లర రాజకీయాలు చేయటం సిగ్గు చేటు, ఒకవైపు గ్రామాలలో యూరియా దొరకక రైతులు ఆందోళనలతో అరిగోస పడుతుంటే , రైతులకు సహాయం చేయకపోగా రైతుల కంట కన్నీరు తెప్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎన్ని జిమ్మిక్కులు చేసిన ప్రజలు నమ్మే పరిస్థితులలో లేరు.రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో ప్రజలు మీకు తగిన బుద్ధి చెప్పి, రాష్ట్రంలో, జిల్లాలలో మండలాల్లో ప్రతి గ్రామ పంచాయతీలలో బీఆర్ఎస్ పార్టీ మెజారిటీ స్థానాలను గెలుపొందుతామని బల్లగుద్ది చెబుతున్నాం. ఇక పాలకుర్తి నియోజకవర్గం నుండి మిమ్ములను తరిమికొట్టే సమయం ఆసన్న మైంది. ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ మండలం నాయకులు మాజీ సర్పంచ్‌లు, పాల్గొన్నారు.



# రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలి

## - కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్





**గూడూరు సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య ):** గురువారం గూడూరు మండలంలోని రైతు వేదికలో నిర్వహిస్తున్న యూరియా పంపిణీని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా గోడౌన్ లోని యూరియా నిల్వలను వ్యవసాయ అధికారిని అడిగి తెలుసుకున్నారు. క్యూ లైన్ లో ఉన్న రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని, ఎటువంటి ఇబ్బందికర పరిస్థితి రైతులకు కలగవద్దని అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు చేయాలని పద్ధతి ప్రకారం యూరియా పంపిణీ చేపట్టాలని అధికారులకు సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగభావాని, మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్, అధికారులు, పాల్గొన్నారు.

# టీచర్ అనిత కు అత్మీయ సన్నానం



**డోర్నకల్ సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య)** చదువుతో పాటు పలు సామాజిక కార్యక్రమాలు చేస్తు పలువురికి ఆదర్శంగా నిలిచే టీచర్ అనిత సేవలను పలువురు ఉపాద్యాయులు కొనియాడారు డోర్నకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో హిందీ ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న కలపాల.అనితను డోర్నకల్,గార్లమండల ఉపాధ్యాయులు గురువారం ఘనంగా సన్మానించారు.డోర్నకల్ రైల్వే స్టేషన్ పరిధిలోని మద్దివంచ వాగు వద్ద గత ఏడాది కురిసన వర్షాలకు అక్కడి రైల్వే ట్రాక్ కోట్టుకోపోయి నీరు చేరటంతో డోర్నకల్ లో మూడు రైళ్లు నిలుపదల చేసినప్పుడు దూర ప్రయాణికులకు అల్పాహారం అందించడం,జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యాభిసిస్తున్న పదో తరగతి విద్యార్థుల వార్షిక పరీక్ష ఫీజులు తన సోంత ఖర్చులతో చెల్లించటం,ఉదయం 5గంటలకే విద్యార్థులను ఫోను ద్వారా నిద్రలేపి(వేకప్ కాల్స్)వారిని చదువు, పరిక్షలకు సంసిద్ధులు చేయడం,సాయంకాలం విద్యార్థుల తల్లిదండ్రులను వారి ఇంటి వద్ద కలిసి చదువుతున్న తీరు,తల్లిదండ్రులు చూపాల్సిన బాధ్యతలను వాకప్ చేసి సలహాలు ఇవ్వడం లాంటివి చేసారు.ఇంతే కాకుండా ప్రభుత్వ ఆదేశాల మేరుకు బడిబాట ద్వార ప్రైవేటుతో పాటు ఇతర విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులను జెడ్పి పాఠశాలలో చేర్పించడం చేసి బడిబాటను సమర్థవంతంగా నిర్వహించారు. తన సొంత ఖర్చులతో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి మొక్కలు నాటడమే కాకుండా పాఠశాలలో సుమారు12 ట్రక్కుల మట్టిపోయించి విద్యార్థుల అవస్థలు తీర్చడంతో స్థానిక ఎమ్మెల్యే రాంచంద్రనాయక్ ను సంప్రదించి పాఠశాలలో మిషన్ భగీరథ పైప్ లైన్ ఏర్పాటు చేసి విద్యార్డుల త్రాగు నీరు సమస్యను పరిష్కరించటం లాంటి సామాజిక కార్యక్రమాలు చేసి సామాజిక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలవటంతో అమె తోటి ఉపాధ్యాయులు ఆమెను సన్మానించారు ముల్కలపల్లి కాంప్లెక్స్ హెచ్.యం స్వామి, ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

# స్కానింగ్ సెంటర్‌లలో ఆకస్మిక తనిఖీలు



**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సూర్య సెప్టెంబర్ 11):-** జనగామ జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ ఆదేశానుసారం జనగామ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మరియు జిల్లా పోలిసు శాఖ వారు సంయుక్తంగా 3 టీం లు గా ఏర్పడి 7 స్కానింగ్ సెంటర్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. జనగామ లో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన స్కానింగ్ సెంటర్ లు వరుసగా 1. న్యూ విజయ స్కానింగ్ & డయాగ్నొస్టిక్ సెంటర్, 2. జనని స్కానింగ్ & డయాగ్నొస్టిక్ సెంటర్, 3. లక్ష్మి స్కాన్ సెంటర్, 4. లోటస్ మదర్ అండ్ చైల్డ్ హాస్పిటల్, 5.సురక్ష మల్టి స్పెషాలిటీ హాస్పిటల్, 6. శ్రీ సత్య స్కానింగ్ సెంటర్, 7.శ్రీ వెంకటేశ్వరా స్కానింగ్ సెంటర్. ఈ తనిఖీల్లో భాగంగా స్కానింగ్ సెంటర్ ల రిజిస్ట్రేషన్ పీసీ & పిఎన్డిటి ఏసిటీ ప్రకారం అనుమతులు తీసుకున్నారా మరియు వాటి అనుమతుల వాలిడిటి ని విచారణ చేయడం జరిగినది. రిజిస్ట్రేషన్ సమయములో అనుమతి పొందిన రేడియాలజిస్ట్ ప్రస్తుతము ఆ స్కానింగ్ సెంటర్ లో పనిచేస్తున్నారా? మరియు పీసీ & పిఎన్డిటి ఏసిటీ లింగ నిర్ధారణ కి సంబందించిన సైన్ బోర్డు లు, స్కానింగ్ యంత్రముల వివరములు, ధరల పట్టిక ప్రదర్శించ బడినాయా లేదా అని తనిఖీ చేసారు. గర్భిణీ స్త్రీలను స్కానింగ్ చేసేటపుడు పీసీ & పిఎన్డిటి ఏసిటీ ప్రకారం వారి వివరాలతో మరియు అంగీకార పత్రాలను, పూర్తి చేయవలసిన ఫారం ఫ్ లను, రేడియాలజిస్ట్ సంతకాలను తనిఖీ చేయడం జరిగింది. డయాగ్నొస్టిక్ సెంటర్ లలో అర్హత కలిగిన సిబ్బంది పనిచేస్తున్నారా లేదా తెలుసుకోవడం జరిగింది. స్కానింగ్ సెంటర్ లలో జరుగుతున్న లోపాలను స్కానింగ్ సెంటర్ ల యాజమాన్యాలకు నోటీసు లు ఇచ్చి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ తనిఖీలపై జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ గారికి పూర్తి నివేదిక ఇవ్వడం జరుగుతుంది. ఈ తనిఖీలలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.కె.మల్లిఖార్జున్ రావు, రాజమహేంద్ర నాయక్ డిసిపి, పండరి చేతన్ నితిన్ ఐపీస్, ఏసిపి , ప్రోగ్రాం అధికారులు డా.అశోక్ కుమార్, డా.కమల్ హసన్ మరియు పి.దామోదర్ రెడ్డి సిఐ, బి.రాజేష్, చెన్నకేశవులు, నరసయ్య ఎస్సై లు మరియు ఆరోగ్య శాఖ, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొనడం జరిగింది. జిల్లాలో గల 28 స్కానింగ్ సెంటర్ లలో ఈ రోజు 7 స్కానింగ్ సెంటర్ లను తనిఖీ చేయడం జరిగింది. ఈ రకమైన తనిఖీలు ఇక ముందు కూడా ప్రతి నెల జరుపబడును. ప్రతి స్కానింగ్ సెంటర్ ల యజమానులు పీసీ & పిఎన్డిటి ఏసిటీ నియమ నిభందనలు ప్రకారం రేడియాలజిస్ట్ మరియు స్కానింగ్ యంత్రాలలో మార్పులు చేర్పులు జరిగినట్లయితే జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి గారి కార్యాలయములో తప్పక నమోదు చేసుకోవలెను. ఫారం ఫ్ లు ప్రతి నెల 5 వ తారీకు లోపల ఆన్లైన్ నమోదు చేసి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయములో సమర్పించాలి. పీసీ & పిఎన్డిటి ఏసిటీ నియమ నిభందనలు ఉల్లగించినట్లయితే కఠిన చర్యలు తీసుకోనుచూ, జరిమానా లు కూడా విధించి పోలీస్ కేసులు నమోదు చేయబడును.జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి.

# ఖోఖో టీంకు క్రీడా దుస్తులు వితరణ

**- ఉపాధ్యాయుల సేవాతత్పరతను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలి: హెచ్ఎం జయ**



**చెన్నారావుపేట సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ సూర్య** చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఖోఖో జట్టుకు చెందిన 12 మంది విద్యార్థులకు బయాలజీ ఉపాధ్యాయుడు శశిధర్ స్వయంగా రూ.6,000 విలువైన క్రీడా దుస్తులను వితరణ చేశారు.క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించే ప్రయత్నంలో శశిధర్ చేసిన సేవను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న క్రీడా దుస్తులను స్వీకరించి, విద్యార్థుల తరఫున ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు శశిధర్ చేసిన స్ఫూర్తిదాయక సేవను ప్రశంసించారు. హెచ్ఎం జయ మాట్లాడుతూ వివిధ క్రీడా పోటీలో ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అద్భుత ఫలితాలు సాధిస్తున్నారని, చదువులోనే కాకుండా పాఠ్యేతర కార్యక్రమాలలో కూడా చురుగ్గా పాల్గొంటున్నారని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు కావలసిన స్టడీ మెటీరియల్, క్రీడా సామాగ్రి, క్రీడా దుస్తులు, ఫర్నిచర్, ఇతర స్టేషనరీ తమ సొంత ఖర్చులతో అందిస్తున్నారని, వారందరి సేవాతత్పరతను విద్యార్థులు స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.సునీత, పిన్నింటి బాలాజీ రావు, ఏ.ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, జి సుందర్, వర్దెల్లి సతీష్ కుమార్, హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర పాల్గొన్నారు.



# గ్రామాలకు కాంగ్రెస్ నూతన కమిటీలు ఎన్నిక

**- ముఖ్య అతిథిగా మండల అధ్యక్షుడు సిద్దన రమేష్**



**చెన్నారావుపేట సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ సూర్య** మండలంలోని పలు గ్రామాల్లో నూతన కమిటీని ఎన్నుకున్నట్టు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్అన్నారు. చెన్నారావుపేట మండలం జోజిపేట కల్ నాయక్ తండా గ్రామాల్లో నూతన గ్రామ కమిటీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం అనంతరం గ్రామాల్లో నూతన కమిటీల నియామకల్లో భాగంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ మాట్లాడుతూ చెన్నారావుపేట మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసే విధంగా ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు ...ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకుజోజిపేట, కల్ నాయక్ తండా గ్రామ అధ్యక్షులుగా దాసరి దిలీప్, గుగులోత్ గోవింద్‌లను



ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. జోజిపేట గ్రామ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు గా గుగులోత్ వీరమ్మను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు భూక్య గోపాల్, నాయక్ జిల్లా కార్యదర్శి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మోగిలి వెంకట్ రెడ్డి,మాజీ ఎంపిపి కేతిడి వీరా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్, మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు, మండల ఉపాధ్యక్షులు పెరుమాండ్ల మల్లా రెడ్డి,యువజన కాంగ్రెస్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్,పురం మల్లయ్య, తిరుపతి, లావుడ్యా దేవరాజు, బానోతు రాజేందర్, గణేష్, లక్ష్మణ్, రాములు అంగోతు రవి, నర్సింహ,బాలాజీ, రాహుల్, కొమ్మాలు, మోహన్, ప్రకాష్, రాజేష్,రవి, వీరు, మంగ్య,నరేందర్, జోవర్,విజెందర్, రఘు, కళ్యాణ్, సాగర్ పాల్గొన్నారు..

# రైతులు అధైర్య పడొద్దు

**- జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**



**మరిపెడ,సెప్టెంబర్ 11,మేజర్ న్యూస్(సూర్య):** రైతులు అధైర్య పడొద్దని ప్రభుత్వ యంత్రాంగం అంతా రైతుల కోసం అహర్నిషలు కృషి చేస్తోందని,సంయమనం పాటిస్తూ అధికారులతో సహకరిస్తూ యూరియాను తీసుకెళ్లాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సూచించారు.గురువారం ఆయన మరిపెడ సోసైటీని పరిశీలించి రైతులతో మాట్లాడారు.ప్రతి రైతుకు యూరియా అందించేందుకు కృషి చేస్తున్నామని, రైతులందరి యూరియా అందిస్తామన్నారు.ఆయన వెంట నియోజకవర్గ ప్రత్యేక అధికారి కిరణ్,ఏవో వీరాసింగ్,సీఐ రాజ్ కుమార్, ఎస్ఐ బొలగాని సతీష్, తదితరులున్నారు.

# ఎలాంటి అవకతవకలకు లేకుండా యూరియా పంపిణీ చేయాలి

**నడికుడ సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ సూర్య** నడికుడ మండలంలో ఎలాంటి అవకల తోకలు లేకుండా రైతులందరికీ యూరియా సక్రమంగా పంపిణీ చేయాలని తాసిల్దార్ రాణి వ్యవసాయ శాఖ అధికారి జై సింగ్ కు బిజెపి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమకొండ జిల్లా నడికూడ మండలంలో యూరియా సమస్య వల్ల రైతు ఇబ్బంది పడుతుంటే, నడికూడ మండల కేంద్రము లో వ్యవసాయ అధికారి తాసిల్దార్ కలిసి యూరియా పంపిణీ గూర్చి వివరాలు అడగడం జరిగింది. పంపిణీ ఎలాంటి అవకతోకలు జరగకుండా మండలంలో రైతులు పంపిణీ చేయాలని అదే విధంగా యూరియా కొరతను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నడికుడ మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గోగుల రాజిరెడ్డి గారు, కిసాన్ మూర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి సింగబోయిన రవీందర్ యాదవ్ గారు, మండల ఉపాధ్యక్షులు అల్లం వజ్రం, మాజీ ప్రధాన కార్యదర్శి గోనాల కోటేశ్వర్ కోశాధికారి కుమారస్వామి, సలపాల సురేష్, బండా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న శివగారి కిరణ్ కుమార్






**దేవరుప్పుల సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండలంలోని హరిజన కాలనీ నీర్మాల ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయులు శివగారి కిరణ్ కుమార్ కు మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వరించింది. గురువారం మండల విద్యా శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎం.ఆర్.సి కామారెడ్డిగూడెంలో జరిగిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కార్యక్రమంలో దేవరుప్పుల ఎంఈవో గుంటిపల్లి కళావతి మండలంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకుల చేతుల మీదుగా మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డ్ అందుకున్నారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఈ అవార్డ్ నాపై మరింత బాధ్యతను పెంచిందని తెలియచేశారు. అవార్డ్ రావడంలో నాకు సహకరించిన మా పాఠశాల సిబ్బందికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ సంధర్భంగా కిరణ్ కుమార్ ను మండల విద్యాధికారి శ్రీమతి కళావతి, వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, మండలంలోని ఉపాధ్యాయులు, గ్రామస్తులు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించి మండల్ లేవల్ బెస్ట్ టీచర్ అవార్డు-2025 సర్టిఫికెట్ జ్ఞాపకను అందజేసి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# రాష్ట్రవ్యాప్తంగా 23 ఏకలవ్య పాఠశాలల విద్యార్థులతో స్పోర్ట్స్ మీట్

- విద్యార్థి దశ నుండే క్రీడల్లో నైపుణ్యం పెంచుకోవాలి
- విద్యార్థుల ప్రతిభ వెలికి తీసే వేదికగా ఈ ఎం ఆర్ ఎస్ రాష్ట్రస్థాయి క్రీడలు
- ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ సెక్రటరీ సీతలక్ష్మి



**కొత్తగూడ సెప్టెంబర్ 11 (మేజర్ న్యూస్ (సూర్య)** కొత్తగూడ మండలంలోని పోగుళ్లపల్లి లోని ఏకలవ్య మోడల్ స్కూల్ రాష్ట్ర స్థాయి క్రీడల పోటీల కార్యక్రమంలో సెక్రెటరీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సెక్రెటరీ సీతాలక్ష్మి పాల్గొని స్పోర్ట్స్ మీట్ ను జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రీడా జ్యోతి ప్రజ్వలన వెలిగించి విద్యార్థులను ఉద్దేశించి సీతలక్ష్మి మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్య తో పాటుగా క్రీడలు ముఖ్యమని అన్నారు. విద్యార్థుల్లో వున్న కళ ను గుర్తించి సరైన మార్గంలో ఉంచేలా గిరిజన శాఖ కృషి చేస్తున్నది..మీ భవిష్యత్ మీ చేతుల్లోనే వుంది. సమాజం పట్ల గౌరవంతో ఉండి ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. మూడు రోజులు జరిగే క్రీడల్లో అంకిత భావంతో విద్యార్థులు ఆడుకోవాలని కోరారు. గెలుపు ఓటములు సహజమని శ్రద్ధ మాత్రం మీరు ఆడే క్రిడపై దృష్టి పెట్టాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రములో ఉన్న 23 ఏకలవ్య మోడల్ స్కూల్ ల నుండి 1125 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. క్రీడాకారులు 22 రకాల క్రీడలు అడనున్నారు. ఈ క్రీడలు 11,12,13, వరకు కొనసాగనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సెక్రటరీ మాధవి దేవి, ఓ ఎస్ డి శ్రీనివాస్, రామారావు, గంగాధర్, స్పోర్ట్స్ ఆఫీసర్ వీర్య నాయక్, ఆర్ సి ఓ రత్నకుమారి, పాఠశాల ప్రిన్సి పాల్ అజయ్ సింగ్, కల్పన,23 పాఠశాలల ప్రిన్సిపాల్ లు గిరిజన సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.







# ప్రతి రైతుకు యూరియా బస్తా అందజేస్తాం

- రైతులు ఎవరు గందరగోళానికి గురికావద్దు
- తప్పుడు వదంతులు నమ్మవద్దు
- మరిపెడ సోసైటీ ఆధ్వర్యంలో 15సెంటర్లు
- క్లస్టర్ల వారీగా గ్రామాలకు సరఫరా
- ఇప్పటి వరకు 23వేల బస్తాలు అందించాం
- మరిపెడ క్లస్టర్ పీఏసీఎస్ చైర్మెన్ యాదగిరి రెడ్డి

**మరిపెడ,సెప్టెంబర్ 11,మేజర్ న్యూస్(సూర్య):** యూరియా గురించి రైతులు ఎవరు గందరగోళానికి గురికావొద్దని, కొన్ని పార్టీలు కావాలనే తప్పుడు వదంతులు ప్రచారం చేస్తున్నారని హైదరాబాద్ మరిపెడ పీఏసీఎస్ చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి అన్నారు.మరిపెడ సొసైటీ ఆధ్వర్యంలో 15 సెంటర్లు ఏర్పాటు చేసి క్లస్టర్ల వారీగా రైతు వేదికల్లో యూరియా సరఫరా చేయటం జరుగుతుందన్నారు. గురువారం వ్యవసాయ శాఖ ఏడిఏ విజయ్ చంద్ర,ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్,తహసిల్దార్ క్రిష్ణవేణి,ఏవో వీరాసింగ్ డీపీఆర్వో రాజేంద్ర ప్రసాద్ తదితరులతో కలిసి సొసైటీ ద్వారా రైతులకు అందిస్తున్న యూరియా కార్యక్రమంపై సమీక్షించారు.ఇప్పటికే మరిపెడ క్లస్టర్ పరిధిలో 23వేల బస్తాలు రైతులకు అందించటం జరిగిందన్నారు. రైతులు అనవసర వదంతులు నమ్మవద్దని యూరియా కావలసినంత ప్రభుత్వం నుండి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.సమీక్షలో ఆర్ఐ శరత్ చంద్ర,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, నాయకులు తదితరులున్నారు



# టీబీ ముక్త్ అభియాన్ కార్యక్రమం

- ఆత్మకూరు ప్రాథమిక హెల్త్ సెంటర్ డా.పి. స్వాతి





**ఆత్మకూరు సెప్టెంబర్ 11, మేజర్ న్యూస్ (సూర్య):** గురువారం జిల్లా వైద్య అధికారుల ఆదేశానుసారం ఆత్మకూరు మండల డాక్టర్ పి .స్వాతి మరియు తన సిబ్బందితో కలిసి వైద్య బృందం గా ఏర్పడి మండలంలోని పెద్దాపూర్ అక్కపేట గ్రామాలలో టిబి ముక్త్ అభియాన్ కార్యక్రమములో భాగంగా అనుమానిత (వుల్నరబుల్ )వ్యాధిగ్రస్తులను పరీక్షించి వైద్య పరీక్షల నిమిత్తము ( ఎక్ రే , తెమడ ) 102 వాహనములో జిఎంహెచ్ హనుమకొండకు 22 మందిని రెఫర్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో డా. పి. స్వాతి , డా. కే .నర్సింగరావు , (అక్కంపేట) డా. కె. పుష్పలీల (పెద్దాపూర్), సి.హెచ్.ఓ. జునేది , ఎం పి హెచ్ ఎస్ కె. సంపత్ , పి. అనిల్ కుమార్, ఏ ఎన్ ఎం లు ,రాజమ్మ, లక్ష్మి ,సరిత, , ఆశలు (సుమలత, సుభద్ర, రజిత, లావణ్య, వసంత, మరియ, మాధవి, యశోద, సంధ్య), లు పాల్గొన్నారు.

# నిషేధిత వ్యాపారాలకు అడ్డుకట్ట వేయాలి

- సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ



**మరిపెడ,సెప్టెంబర్ 11,మేజర్ న్యూస్(సూర్య):** మరిపెడ మండలంలో నిషేధిత వ్యాపారాలకు అడ్డుకట్ట వేయాలని,వీటి ద్వారా యువత పెడదారి పడుతోందని సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ అన్నారు. ఈ మేరకు గురువారం మరిపెడ అదనపు ఎస్సై కోటేశ్వరరావు కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరిపెడ మునిసిపాలిటీలో 49 గ్రామపంచాయతీలు ఆవాసం తండాలలో మరిపెడ మున్సిపాలిటీలో నల్ల బెల్లం వ్యాపారం గంజాయి నిషేధిత అంబర్ గుటక పలు అక్రమ వ్యాపారాలు జోరుగా కోనసాగుతుందని ఆరోపించారు.మరిపెడ పోలీసు శాఖ వీటిపై నిఘా ఉంచి పూర్తిగా అక్రమ వ్యాపారాలను నివారించాలని కోరారు. అనంతరం సిపిఐ మరిపెడ మండల సమితి తరపున పలు డిమాండ్లతో కూడుకున్న వినప త్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నీలికుర్తి గ్రామ పార్టీ కార్యదర్శి అనపర్తి సత్యం,మరిపెడ పట్టణ కార్యదర్శి మల్లెపాక యాకన్న,యుగేందర్, బ్రహ్మచారి, పాల్గొన్నారు.

# 'నూకల' జీవితం ప్రజా సేవకే అంకితం

- ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచంద్రునాయక్



**మరిపెడ,సెప్టెంబర్ 11,మేజర్ న్యూస్(సూర్య):** ప్రజా నాయకుడు నూకల నరేష్ రెడ్డి జీవితం ప్రజా సేవకే అంకితమైందని,ఆయన పేరు ఎప్పటికీ స్మరణీయంగా ఉంటుందని 'నరేష్ రెడ్డి' విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ప్రజలకు స్ఫూర్తినిస్తుందని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు.ఈ నెల 23న నూకల నరేష్ రెడ్డి ప్రథమ వర్ధంతి,ఆయన విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రావాల్సిందిగా నూకల అభినవ్ రెడ్డి విప్ కు గురువారం ఆహ్వాన పత్రిక అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ పార్లమెంట్ సభ్యులు,హెచ్ఆర్సీ మాజీ చైర్మన్ ఆర్.సురేందర్ రెడ్డి హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు.విప్ ని కలిసిన వారిలో మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్,కాంగ్రెస్ నాయకులు కాలం రవీందర్ రెడ్డి,గంధసిరి అంబరిష, మెంచు అశోక్ తదిరులున్నారు.

# యూరియా సమస్య పరిష్కారం కోసం ప్రతిపక్షాల పోరుబాట

- అటు టిఆర్ఎస్ ఇటు బిజెపి నాయకుల నిరసనలు
- రైతుల ఆందోళనల లో పాల్గొని సంఘీభావం
- వేగంగా గ్రామాల్లో మారుతున్న రాజకీయ సమీకరణాలు

**నడి కూడ సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ సూర్య** నడి కూడ మండలం తో పాటు ఇతర ప్రాంతాల్లో గత కొన్ని నెలల నుండి రైతులను యూరియా సమస్య వేధిస్తోంది. పంటలను కాపాడుకునేందుకు రైతులు యూరియా బస్తాల కోసం నాన ఇబ్బందులు పడవలసిన పరిస్థితి గ్రామాల్లో కనిపిస్తుంది. కొన్ని నెలల్లోనే గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలు అనే ప్రచారంలో నేపథ్యంలో ప్రతిపక్షాలు భారత రాష్ట్ర సమితి భారతీయ జనతా పార్టీ నాయకులు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా యూరియా పంపిణీ సమస్యలు ప్రధానంగా తీసుకొని తమ కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని రాష్ట్రంలో నెలకొన్న యూరియా సమస్యను ప్రధానంగా ప్రచారం నిర్వహించి ప్రజలకు వివరించాలని పిలుపునివ్వడం గమనారం. దాంతో ప్రతిపక్షాలకు చెందిన నాయకులు ప్రజలకు సమస్యను వివరించడం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు యూరియా అందించడం లో ఎమ్మెల్యేలు మంత్రులు ప్రభుత్వం విఫలం చెందారని కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతాంగ సమస్యలు పట్టించడం లేదని దాంతో రైతులు పంటలు నష్టపోతున్నారని ఆరోపణలు చేస్తున్నారు. టిఆర్ఎస్ నాయకులు మాత్రం టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ ముందస్తుగానే వ్యవసాయ రంగంపై సమీక్షలు నిర్వహించి రైతులకు అవసరమైన యూరియా కాంప్లెక్స్ ఎలాంటి ఇబ్బంది లేకుండా గ్రామాల్లో అందుబాటులో ఉండేవని గుర్తు చేస్తున్నారు. రైతులకు ఏరియా సకాలంలో అందించడంలో కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ విఫలం చెందారని రాబోవు ఎన్నికల్లో వారికి బుద్ధి చెప్పాలని పిలుపునివ్వడం తెలిసింది. భారతీయ జనతా పార్టీ నాయకులు సైతం కొన్ని రోజుల నుండి రైతాంగ సమస్యలపై దృష్టి సారిస్తున్నారు. రైతులకు అవసరమైన యూరియా కేంద్ర ప్రభుత్వం అందజేస్తుందని కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేలు మంత్రులకు రైతులకు సంబంధించిన సమస్యలపై అవగాహన లేకపోవడం మూలంగా సమస్య తీవ్రంగా ఉంటుందని కొన్ని ప్రాంతాల్లో యూరియా పంపిణీలో అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపణలు చేయడం గమనారం.. గత కొన్ని రోజులుగా యూరియా పంపిణీలు రైతులు ఇబ్బందులు గురి అయినప్పటికీ వ్యవసాయ పనులు మానుకొని యూరియా బస్తాల కోసం పట్టణాలకు పరుగులు తీస్తూ రైతు ఆగ్రో సేవా కేంద్రాలు ప్రాథమిక సహకార సంఘాల ఆధ్వర్యంలో పంపిణీ కేంద్రాలు అమ్మకపు కేంద్రాల వద్దకు ఎక్కడ యూరియా లభిస్తుందని సమాచారంతో ఎక్కడ యూరియా పంపిణీ జరుగుతుందో ఆ ప్రాంతాల్లో క్యూ లైన్ లో నిలబడి యూరియా బస్తాలు తీసుకొని పంటలను కాపాడుకుంటున్నారు. గత కొన్ని రోజుల నుండి పోలీస్ పహార మధ్య పంపిణీ కేంద్రాల వద్ద రైతులు నిరసన తెలియజేయడంతో పాటు రోడ్లపై రాస్తారోకో నిర్వహిస్తూ తమ నిరసనను తెలియజేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆ వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో గ్రామాల్లో ఒకేసారి రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఈ నేపథ్యంలో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై ముగ్గు చూపుతారు లేక యూరియా సమస్యలను ప్రతిపక్షాల ఆరోపణలు పట్టించుకుంటారు తెలవాలంటే వేచి చూడవలసింది. ప్రతిపక్షాల ఆందోళన నేపథ్యంలో రైతులు రైతు సంఘాలు నేతలు మాత్రం సకాలంలో యూరియా పంపిణీ చేయాలని కోరుతున్నారు.



# పెంచిన వేతనాలను ఎంఆర్సీ లో పనిచేస్తున్న మెసెంజర్ కం అటెండర్ల కు వర్తింపజేయాలి

- తెలంగాణ రాష్ట్ర ఎంఆర్సీ మెసెంజర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు బిక్షపతి



**కేసముద్రం,సెప్టెంబర్ 11:** జీవో నెంబర్ 60 ప్రకారం కాం ట్రాక్టు, ఔట్సోర్సింగ్ క్రింద వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు పెంచిన వేతనాలను విద్యాశాఖ మండల విద్యా వనరుల కేంద్రం (ఎంఆర్సీ, ఎంఈఓ) కార్యాల యాలలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 467 మంది గత 22 సంవత్సరాల నుండి పనిచేస్తున్న మెస్సెంజర్ కమ్ అటెండర్లకు సైతం వర్తింప చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎంఆర్సీ మెసెంజర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భానోత్ బిక్షపతి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం బిక్షపతి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లోని వివిధ మండలాల్లోని మండల విద్యా వనరుల కేంద్రం కార్యాలయాల్లో మెసెంజర్స్ పని చేస్తున్నారని,వారికి ప్రభుత్వం వేతనాలు ఈ క్రింది విధంగా చెల్లిస్తూ వస్తున్నది.కాలక్రమంలో వారి వేతనాల పెంపు ప్రభుత్వం నిర్ణయించినట్లు జరగకుండా విధ్యాశాఖాదికారులు తీవ్ర అన్యాయానికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దిగువ తెలిపిన విషయాలను పరిశీలించి తగు నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.గతంలో ప్రభుత్వం విడుదల చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 3 12/01/2011 ప్రకారం కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా ఉన్న ఆఫీస్ సబార్డినేట్, మెసెంజర్ లకు వేతనం రూ.6700 గా రావాలి కాని ప్రభుత్వం కేవలం రూ. 2500 మాత్రమే నామమాత్రంగానే ఇచ్చేదని అన్నారు. దీని తర్వాత సర్వ శిక్షా అభియాన్ కింద పని చేస్తున్న ఉద్యోగులకు వేతనాలు పెంచుతూ ఆర్ సి నెంబర్ 1259/ఆర్ వి ఎం (ఎస్ ఎస్ ఏ ) ఐ ఈ /బి.14/2008-2 తేదీ 28/03/2011 ప్రకారం వేతనాలు రూ. 4500 గా మాత్రమే పెంచారని తెలిపారు.మరుసటి సంవత్సరం ఆర్ సి నెంబర్ 6244/ఆర్ వి ఎం (ఎస్ ఎస్ ఏ)/సీ 9/2012, తేదీ 22/09/2012 లో రూ. 4500 నుండి రూ. 6000 గా మాత్రమే పెంచారని, ఇక్కడ మెసెంజర్ లకు వేతనాల పెంపు సరిగా జరగలేదని అనేక విజ్ఞాపనల అనంతరం ఆర్ సి నెంబర్ 660/ఆర్ వి ఎం (ఎస్ ఎస్ ఏ)/సీ 2/2013, తేదీ 05/02/2014 లో రూ. 6000 నుండి 7500 గా మాత్రమే పెంచారని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు పెంచుతూ జీవో ఎంఎస్ నెంబర్ 14, తేదీ 19/02/2016 ఆఫీస్ సబార్టినేట్లకు వేతనం రూ. 12000/- గా ప్రభుత్వం నిర్ణయించిందని, మునుపటి వరకు అన్ని దశల్లో వేతనాల పెంపు ఒకే విధంగా జరిగినా, జీవో ఎంఎస్ నెంబర్ 14 లో మాత్రం మెసెంజర్లకు వేతనాలు రూ. 12000 ఉండాల్సింది పోయి కేవలం రూ.7500 నుండి 8000 మాత్రమే పెంచి తీవ్ర అన్యాయానికి గురి చేశారని బిక్షపతి ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ వేతనాల పెంపు అందరికి ఒకేలా జరగలేదని, దీన్ని మెసెంజర్లు తీవ్రంగా వ్యతిరేకిస్తూ, ఎందరో అధికారులకు మొరపెట్టు కున్నా పట్టించుకోలేదని అన్నారు. దాదాపు నెలకు రూ. 4000 జీతాన్ని మెసెంజర్లు నష్ట పోయారని తెలిపారు. తర్వాత జి ఓ ఆర్ టి నెంబర్ 144, తేదీ .31/08/2017లో రూ.8000 నుండి రూ. 8500 మాత్రమే పెంచారని,మరల కొత్త వేతనాల సవరణ ఉత్తర్వుల ప్రకారం జీవో ఎంఎస్ నెంబర్ 60, తేదీ 11/02/2021 ప్రకారం కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న వారి వేతనాలు పెంచుతూ జీవో విడుదల చేసిందని, ఇక్కడ ఆఫీస్ సబార్టినేట్ల వేతనాలు 30 శాతం పెంచుతూ రూ.15600 గా ప్రభుత్వం నిర్ణయించింది కానీ విద్యాశాఖాధి కారులు మాత్రం మెసెంజర్ల వేతనాలు రూ.8500 ల నుండి రూ. 11050 గా మాత్రమే పెంచుతూ తీవ్ర అన్యాయానికి గురి చేశారని బిక్షపతి ఆరోపించారు. ఈ జీవోలో పేర్కొన్న విధంగా అన్ని కార్యాలయాల్లో పనిచేస్తున్న వారికి వేతనాలు సక్రమంగా పెంచారు కాని మెసెంజర్లకు మాత్రం వేతనాలు సరిగా పెంచలేదని దాదాపు నెలకు రూ.4000 వేతనం నష్ట పోతున్నామని,ఇట్టి నష్టాన్ని నివారించాలని కోరుతూ ఎందరి చుట్టూ తిరిగిన ఫలితం కనబడటం లేదని, భవిష్యత్ లో కూడా వేతనాల పెంపులో అన్యాయం జరిగేలా ఉందని, అందువల్ల ఇట్టి సమస్యను పరిష్కరించా ల్సిందిగా కోరుతున్నట్లు బిక్షపతి పేర్కొన్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి పెరిగిన వేతనం అమలు కాక నష్ట పోయామని, పెరిగిన నిత్యావసరాల ధరలకు అనుగుణంగా మాకు జీవో ఎంఎస్ నెంబర్ .60, తేదీ. 11/06/2021 నుండి పెరిగిన వేతనం అమలు చేయాలని, మండల విద్యా వ్యవస్థకు పట్టుకొమ్మలు అయిన మండల విద్యా వనరుల కేంద్రం లో పనిచేస్తున్న మెసెంజర్లు స్వీపర్లుగా, అటెండర్లుగా అవసర మైతే నైట్ వాచ్మెన్లుగా కూడా బాధ్యతలు నిర్వహించవలసి వస్తున్నదని,చాలీచాలని వేతనంతో బతుకీడు స్తున్న మాకు జీవో ఎంఎస్ నెంబర్ 60 ప్రకారం రూ. 15,600 లుగా పెంచినట్ల యితే మా జీవితాలు బాగు పడతాయని,15 సంవత్సరాలుగా జీవోల ప్రకారం గౌరవ వేతనం పెరగకపోవడం వలన నష్టపోతున్నామని, అయ్యా రాష్ట్ర ముఖ్యమంత్రి,విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డి ఇట్టి విషయాన్ని కూలంకషంగా పరిశీలించి,తమ సమస్యను పరిష్కరిం చాలని తెలంగాణ రాష్ట్ర ఎంఆర్సీ మెసెంజర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భానోత్ బిక్షపతి సీఎం రేవంత్ రెడ్డిని వేడుకుంటున్నారు.



# విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తలు వహించాలి

- అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ మచ్చ ఐలయ్య

**కేసముద్రం,సెప్టెంబర్ 11:** విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ మచ్చ ఐలయ్య గురువారం కేసముద్రం మండలంలో పొలం బాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏడీఈ మచ్చ ఐలయ్య రైతులతో మాట్లాడుతూ..విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తలు వహించాలని కోరారు. వ్యవసాయ పొలాల దగ్గర స్టార్టర్లకు,మోటార్లకు ఎర్తింగ్ చేసుకోవాలని, ఇంటి దగ్గర సైతం ఎర్తింగ్ చేసుకోవాలని తెలిపారు. దుస్తులు ఆరవేయడానికి ఐరన్ వైర్ వాడకూడదని చెప్పారు.ఈ వర్షాకాలం లో చెట్లు విరిగి లైన్ ల మీద పడడం లేదా లైన్ తెగి కింద పడిపోయి నప్పుడు వెంటనే రైతులు తమ లైన్మెన్ లేదా ఏ ఈ కి సమాచారం అందించా లని కోరారు.విద్యుత్ ప్రమాదాల సమయంలో విద్యుత్ టోల్ ఫ్రీ నంబర్ 1912 ఉపయోగించు కోవాలని





తెలిపారు. ఇనుగుర్తి సెక్షన్ లో గల గాంధీ నగర్ లో గ్రామంలోని రైతులకు ఉన్న విద్య సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేలా ఏఈ కి సూచనలు చేశారు. విద్యుత్ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. విద్యుత్ ప్రమాదాల సమయంలో విద్యుత్ టోల్ ఫ్రీ నెంబర్ 1912 ఉపయోగించు కోవాలని ఏడిఈ మచ్చ ఐలయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో బి.శ్రీను లైన్ ఇన్స్పెక్టర్ ,ఎల్ ఎం శ్రీను,ఏఎల్ఎం పరమేష్ ఇతర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# తిన్నవారికి తిన్నంత అనారోగ్యం

పాడైపోయిన ఆహారపార్థాలు కాలం చెల్లిన వంట సరుకులు
వాడిన నూనె వాడకం, అపరిశుభ్రంగా వంటగదులు
మండలంలో విచ్చలవిడిగా బిర్యానీ సెంటర్లు
కొరవడిన అధికారుల పర్యవేక్షణ
ఇదేంటిని ప్రశ్నిస్తే దిక్కున చోట చెప్పుకపో అని బెదిరిస్తున్న హోటల్ యజమాన్యం
నివ్వరపోయిన వినియోగదారుడు
ఇప్పటికైనా అధికారులు స్పందించాలి

**తరిగొప్పుల సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ సూర్య** నాణ్యతా ప్రమాణాలు పాటించని హోటల్



యజమానులు కల్తీ మసాలాలు అపరిశుభ్ర వంటశాల మండలంలో ఎక్కడ చూసినా కానరాని శుభ్రత తరిగొప్పుల మండల కేంద్రంలోని పలు ఓటర్లలో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదంటూ భోజన ప్రియులు వాపోయారు భోజన ప్రియులు మాట్లాడుతూ పేరుకు మాత్రమే బిర్యానీ సెంటర్లు అందులో మాత్రం నాసిరకం ఆహారాన్ని అందిస్తున్నారని హోటల్కు వచ్చే వారు ఆవేదన వ్యక్తం చేశారు తరిగొప్పుల మండల కేంద్రంలోని ఒక హోటల్లో సహచరులతో కలిసి భోజనానికి వెళ్లగా కుళ్ళిన ఆహారపార్థాన్ని వారికి వడ్డించడంతో ఇదేంటని ప్రశ్నించగా నీ దిక్కున చోట చెప్పుకోవాలి చెప్పడం గమనార్థం మండల కేంద్రంలోని పలు ఓటర్లలో నాసిరకం సరుకులను వాడుతూ భోజన ప్రియులను అనారోగ్యం పాలు చేస్తున్నారని వారు తెలిపారు పైన పటారం లోనలుటారం పేరుకు మాత్రమే బిర్యాని సెంటర్లు నడిచేదంతా కల్తీ హారపార్థాలంటూ తరిగొప్పుల మండల ప్రజలు వాపోయారు కుళ్ళిన ఆహారపార్థాలను వడ్డించకూడదని ఆహారం తింటున్న వ్యక్తి హోటల్ యజమానికి సంప్రదించగా ఇది బాగానే ఉంది అంటూ నీ దిక్కున చోట చెప్పుకో అని చెప్పడం వెనక ఆంతర్యం ఏమిటని వారు తెలిపారు ఇదంతా అధికారుల అండా దండా తోనే ఈ వ్యవహారం అంతా నడుస్తుందని అందుకే హోటల్ యజమానులు ఈ విధంగా ప్రవర్తిస్తున్నారని కనీసం మండల కేంద్రంలో ఫుడ్ ఆఫీసర్ వచ్చిన దాఖలు లేవని దీంతో హోటల్ నిర్వాహకులు తమ ఇష్టం వచ్చినట్లుగా రసాయనాలు కలుపుతూ ఆహారాన్ని వండుతూ అన్నం తిన్నవారికి తిన్నంత అనారోగ్యం వారి ప్రాణాలు గాలికి వదిలేస్తున్నారు ఇలాంటి సంఘటనలు మండలంలో ఏ ఒక్క హోటల్లో జరగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# బదిలీపై వెళ్తున్న కార్యాలయ సిబ్బందిని సన్మానించిన ఆర్డీవో డిఎస్ వెంకన్న

**స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్11,మేజర్ న్యూస్(సూర్య):** జీపీవోలుగా నియామకాలు పొంది బదిలీ పై వెళ్తున్న కార్యాలయ సిబ్బంది నసీరుద్దీన్, నర్సింహ, వంశి క్రిష్ణ, శ్రీనివాస్, జి.దాసు వినోదలను గురువారం స్టేషన్ ఘనపూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఆర్డీవో డియస్ వెంకన్న చేతుల మీదుగా మెమొంటోలు అందజేసి శాలువాలతో సన్మా నించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ నూతన భాద్యతలు చేపట్టిన వారందరు గ్రామాల్లో రెవెన్యూ సేవలను విస్తృత పరిచి గ్రామ ప్రజలకు మంచి సేవలు అందించి రెవెన్యూ వ్యవస్థ ఔన్నత్యాన్ని కాపాడి మంచి పేరు ప్రఖ్యాతులు పొందాలని అన్నారు. విధి నిర్వహణలో ఎక్కడ పని చేసిన ప్రజల మెప్పు పొందే విధంగా పనులు చేయాలని మనం చేసే మంచి పనులు మనకు ప్రత్యేక గుర్తింపును తీసుకువస్తాయని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, డివిజనల్ పరిపాలన అధికారి డీఏవో డి.శంకరయ్య ,డిప్యూటి స్టాటిస్టికల్ అధికారి. శ్రీనివాస రెడ్డి,నాయబ్ తహశీల్దార్లు శ్రీ వేణు కుమార్, సునంద, సీనియర్ సహాయకులు డి. ఉపేందర్, శ్రీనివాస్, సుష్మ, జూనియర్ సహా యకులు వినోద. వినయ్, స్రుజన్ కుమార్, బంగారి, శ్రీనివాస్, సునీల్, సంతోష్,టైపిస్టు ఎల్లయ్య, రికార్డు అసిస్టెంట్ వి.వెకటేశ్వర్లు సువార్త , కార్యాలయ సబార్డినేటర్లు సారయ్య, అభిరామ్ పాల్గొన్నారు.



## సీతాఫలాల వేలంపాట దక్కించుకున్న పొన్నం కృష్ణ కాంత్



**బచ్చన్నపేట సెప్టెంబర్ 11 మేజర్ న్యూస్ (సూర్య)** బచ్చన్నపేట మండలంలోన మన్సాన్పల్లి గ్రామంలో ఫారెస్ట్ ఆఫీసర్ కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సీతాఫలక్కాయల వేలంపాటలో గత సంవత్సరం 1,72,000 వేలంపాట కాగా ఈ సంవత్సరం 3 లక్షల ముప్పై ఒక్కవేల రూపాయలకు పొన్నం కృష్ణ కాంత్ దాకిచ్చుకున్నారు ఈ వేలం పాటలో బీట్ ఆఫీసర్ ధర్మన్న గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు కేసులో రాజీ పడితే మానసిక ప్రశాంతత

### - జాతీయ లోక్ అదాలత్ లో సత్వర పరిష్కారం

### - కొత్తగూడ ఎస్ ఐ రాజ్ కుమార్




**కొత్తగూడ సెప్టెంబర్ 11(మేజర్ న్యూస్ (సూర్య).** కోర్టు కేసులలో రాజీ పడితే మానసిక ప్రశాంతత ఉంటుందని, వివాదాలు జీవితాంతం కుటుంబాలను వేధిస్తాయని కొత్తగూడ ఎస్ ఐ రాజ్ కుమార్ అన్నారు. ఈనెల 13న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో బాగా జేఎఫ్ సీఎం కోర్టులో రాజీ పడదగ్గ కేసులకు సత్వర పరిష్కారం ఉంటుందని ఉచిత న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా మెరుగైన సేవలు పొందవచ్చు అని అన్నారు. రాజి చేసుకోవాలనుకునే వారికి ఇది అద్భుతమైన అవకాశం అని డ్రంక్ అండ్ డ్రైవ్, యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్, వివాహ బంధం, చిన్నచిన్న దొంగతనాల కేసులు ఇలా రాజీ పడే కేసులను సత్వరం పరిష్కరించుకొని మానసికంగా ప్రశాంతంగా జీవించాలని ఈ అవకాశం ఇంకా రెండు రోజులే ఉన్నందున కొత్తగూడ మండల ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## పిడుగుపాటుకు విద్యుత్ సరఫరాలో అంతరాయం

### - పర్యవేక్షించిన డిఈ,స్పందించిన సిబ్బంది





**స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్11,మేజర్ న్యూస్(సూర్య):** గురువారం రాత్రి కురిసిన వర్షానికి,పిడుగు పాటుతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. 132/33కెవి స్టేషన్ ఘనపూర్ విద్యుత్ ఉప కేంద్రం నుండి సరఫరా అయ్యేటువంటి 33కెవి మల్కాపూర్ విద్యుత్ లైన్లోని స్తంభంపై పిడుగు పడి లైన్ ఇన్సులేటర్ తునాతునకలై మల్కాపూర్ విద్యుత్ ఉప కేంద్రం పరిధిలోని గ్రామాల్లో అంధకారం ఏర్పడడంతో డిఈ వై.రాంబాబు వెంటనే స్పందించి లైన్లో పర్యవేక్షిస్తూ సిబ్బందిని అప్రమత్తం చేశారు.అలాగే స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ పరిధిలో కూడా అంతరాయం ఏర్పడి టౌన్ లైన్ బ్రేక్డౌన్ కావడంతో విద్యుత్ సిబ్బంది వర్షాన్ని కూడా లెక్క చేయకుండా యుద్ధప్రాతిపదికన పనులు నిర్వహించి విద్యుత్ సరఫరాను అందజేశారు.ఈ సందర్భంగా డిఈ మాట్లాడుతూ వాతావరణ కేంద్రం సూచనలతో భారీ వర్షాలు ఉన్నందున విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. సంబంధిత ఏఈలు మండల కేంద్రాల్లో అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు లైన్లో పర్యవేక్షిస్తూ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏడిఈ పి.రణధీర్ రెడ్డి,ఘనపూర్,రాజవరం ఏఈలు పి.శంకర్,జి.లక్ష్మీ నారాయణ, లైన్ ఇన్స్పెక్టర్ యాదగిరి,చంద్ర శేఖర్,వాసం శ్రీధర్,అన్వర్ పాషా, గణేష్,కృష్ణం రాజు,రాజిరెడ్డి తదితర సిబ్బంది పాల్గొన్నారు.